**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



RNI:TGTEL/25/A1882

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Karimnagar,Telangana | సంపుటి:1, సంచిక:19 | volume: 1 , Issue: 19 | శనివారం 16 అగష్టు 2025 పేజీలు : 8 వెల : 3.00


## కోట్ల మంది త్యాగాలతో స్వాతంత్ర్యం
## ప్రతి ఇంటిపై మువ్వన్నెల జెండా



న్యూఢిల్లీ: సమైక్య భావనతో దేశం ఉప్పొంగే సమయం ఇది అని ప్రదాని నరేంద్ర మోడీ తెలిపారు. కోట్ల మంది త్యాగాలతో స్వాతంత్ర్యం వచ్చిందని, 140 కోట్ల మంది సంకల్ప పండుగ ఇది అని పేర్కొన్నారు. 79వ స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా ఎర్రకోటపై జాతీయ జెండాను ప్రధాని నరేంద్ర మోడీ ఆవిష్కరించారు. అనంతరం జాతినుద్దేశించి మోడీ ప్రసంగించారు. ప్రతి ఇంటిపై మువ్వన్నెల జెండా ఎగిరే సమయం అని అన్నారు. ఆపరేషన్ సిందూర్ హీరోలకు తాను సెల్యూట్ చేస్తున్నానని, మన సైనికులు ఊహకందని విధంగా శత్రువులను దెబ్బతీశారని, పహల్గామ్‌లో దాడి చేసిన ఉగ్రవాదులకు గట్టి గుణపాఠం చెప్పామన్నారు. భార్య ముందే భర్తను చంపేశారని, పిల్లల ముందే తండ్రిని చంపేశారని పాక్ ఉగ్రవాదులు మతాన్ని అడిగి మరీ మారణహోమం సృష్టించారని ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపామని తెలియజేశారు.

మిగితా 7లో...

## మహనీయుల స్ఫూర్తితో తెలంగాణను
## అగ్రపథంలో నిలిపేందుకు కృషి చేస్తున్నాం



స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గోల్కొండ కోటపై జాతీయ జెండాను ఎగురవేశారు. భారత ప్రజలకు 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం తమ జీవితాలు త్యాగం చేసిన మహనీయులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నట్లు తెలిపారు. గాంధీజీ సారథ్యంలో సాగిన భారత స్వాతంత్ర్య పోరాటం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. ప్రపంచ నగరాలతో పోటీ పడే నిర్ణయాలతో తెలంగాణను ముందుకు తీసుకువెళుతున్నామని అన్నారు. అహింసా పద్ధతిలో మహా సంగ్రామాన్ని గెలిచామన్న సీఎం, స్వాతంత్ర్య పోరాటంలో ప్రపంచానికి సరికొత్త మార్గం చూపించామని పేర్కొన్నారు. 1947 ఆగస్టు 15న మాజీ ప్రధాని నెహ్రూ చేసిన ప్రసంగం దేశం మొత్తాన్ని ఏకం చేసిందని, దేశ భవిష్యత్ మనల్ని పిలుస్తోందని నెహ్రూ చేసిన ప్రసంగం చిరస్మరణీయం అని గుర్తు చేశారు. మహనీయుల స్ఫూర్తితో తెలంగాణను అగ్రపథంలో నిలిపేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. నేడు ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్నామని, ఆనాడు పెద్దలు వేసిన పునాదులతోనే నేడు దేశం సుసంపన్నంగా ఉందని ఆకాంక్షించారు. – ప్రపంచ నగరాలతో పోటీపడే నిర్ణయాలతో ముందడుగు వేస్తున్నాం : సీఎం రేవంత్ రెడ్డి ..తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం సాహసోపేత నిర్ణయాలతో సాగుతోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మరోవైపు పేదల సంక్షేమంలో సరికొత్త చరిత్ర రాస్తున్నామని, సంక్షేమానికి కేరాఫ్ అంటే కాంగ్రెస్ పాలన అని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశంలో ఎక్కడాలేని విధంగా 3.10 కోట్ల మందికి సన్నబియ్యం ఇస్తున్నామని, సన్నబియ్యం పథకం కేవలం ఆకలితీర్చే పథకం కాదని పేర్కొన్నారు. సన్నబియ్యం పథకం పేదల ఆత్మగౌరవానికి ప్రతీక అని రేవంత్ రెడ్డి చెప్పారు. ప్రజాప్రభుత్వం వచ్చాకే పేదల సమస్యలు పరిష్కారం అవుతున్నాయన్న సీఎం రేషన్ షాపులు పేదవాడి ఆకలి తీర్చే భరోసా కేంద్రాలుగా మారాయని తెలిపారు. గతేడాది ఆగస్టు 15న రూ. 2 లక్షల రుణమాఫీకి శ్రీకారం చుట్టామని, రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుని సగర్వంగా నిలబడ్డామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

## రాజ్‌భవన్‌లో ఎట్ హోమ్
## హాజరైన సీఎం



హైదరాబాద్ : స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని రాజ్ భవన్‌లో గురువారం ఎట్ హోమ్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కతోపాటు పలువురు మంత్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు మంత్రి వర్గ సహచరులను సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా పేరు పేరున పరిచయం చేశారు. అలాగే ఈ కార్యక్రమానికి హాజరైన నేతల వద్దకు వెళ్లి వారిని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సీఎం రేవంత్ రెడ్డి పలకరించారు. ఇక బీజేపీ ఎంపీలు కె. లక్ష్మణ్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. బీజేపీ కొత్త అధ్యక్షుడిగా ఎన్నికైన రాంచందర్ రావును సీఎం రేవంత్ రెడ్డి పలకరించారు. వివిధ రంగాలకు చెందిన ప్రముఖులతోపాటు ప్రభుత్వ ఉన్నతాధికారులు సైతం ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. మరోవైపు.. ఈ కార్యక్రామనికి బీఆర్ఎస్ పార్టీ నుంచి ఒక్క ప్రజాప్రతినిధి సైతం హాజరు కాలేదని తెలుస్తుంది.

## స్వాతంత్ర్య సమరయోధుల
## స్ఫూర్తితో పాలన



– ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్...

స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో పాలన కొనసాగిస్తున్నామని తెలిపారు. కాకినాడలో నిర్వహించిన 79వ స్వాతంత్ర్య దినోత్సవంలో తన సతీమణితో కలిసి పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. గత పాలకుల సమయాన్ని డార్క్ సమయంగా చెప్పవచ్చని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. 2019 నుంచి 2024 వరకు బ్రిటీష్ పాలన మాదిరిగా సాగిందని విమర్శించారు. స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో పాలన కొనసాగిస్తున్నామని తెలిపారు. కాకినాడలో నిర్వహించిన 79వ స్వాతంత్ర్య దినోత్సవంలో తన సతీమణితో కలిసి పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. రాష్ట్ర అభివృద్ధికి, పెట్టుబడులు రావాలంటే శాంతి భద్రతలు బలంగా ఉండాలని పవన్ కళ్యాణ్ అన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణ, సుస్థిర పాలన కూటమి ప్రభుత్వ బాధ్యత అని తెలిపారు. గత ప్రభుత్వం చీకటి రోజులను స్వతంత్ర సమరయోధుల స్ఫూర్తితో ఎదుర్కొన్నామని తెలిపారు. దేశంలో అంతర్గత సుస్థిరత దెబ్బతీసేవారిపై ఓ కన్నసి ఉంచాలని పిలుపునిచ్చారు. విదేశీ శక్తుల ఎజెండాను మోస్తున్న వారిపట్ల అప్రమత్తత అవసరమని పేర్కొన్నారు. అంతర్గత శత్రువులను ఓ కంట కనిపెట్టాలని సూచించారు. ప్రతిపక్ష నాయకులు ఓడిపోతే ఓటు చోరీ అంటున్నారని పవన్ కళ్యాణ్ మండిపడ్డారు. గెలిచినప్పుడు ఒక న్యాయం.. ఓడినప్పుడు మరో న్యాయమా అని ప్రశ్నించారు. వైసీపీ పాలనలో గొంతెత్తితో దాడులు జరిగేవని ఆరోపించారు. అవినీతికి అలవాటుపడిన వాళ్లు ఏమైనా చేస్తారని తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రజలంతా స్వేచ్ఛగా ఉన్నారని చెప్పారు. పోర్టు ప్రాంతం, తీర ప్రాంతాల్లో గస్తీని బలంగా ఉంచుతామని పేర్కొన్నారు. కాకినాడలో డీజిల్ అక్రమ రవాణా జరుగుతుందని పవన్ కళ్యాణ్ తెలిపారు. బియ్యం, డీజిల్ అని వదిలేస్తే తీర ప్రాంతం నుంచి మారణాయుధాలు, బాంబులు తీసుకొస్తారని హెచ్చరించారు. అందుకే తీర ప్రాంతాల్లో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## సిందూర్ హీరోలకు శాల్యూట్



న్యూఢిల్లీ: ఆపరేషన్ సిందూర్‌లో పాల్గొన్న 36 మంది గగనతల యుద్ధ వీరులకు అత్యుత్తమ శౌర్యపతాకాలు ప్రకటించారు. దేశ స్వాతంత్ర్య దినోత్సవం నేపథ్యంలో వీరికి శౌర్య పతాకాలను ఎర్రకోట వద్ద జరిగే కార్యక్రమంలో ప్రదానం చేస్తారు. ఈ మేరకు గురువారం రాత్రి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తరఫున అధికారిక ప్రకటన వెలువడింది. వీర్‌చక్ర పతకాలు పొందే తొమ్మండుగురులో యుద్ధ విమానాల పైలట్లు కూ డా ఉ న్నారు. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా ఆపరేషన్ సిందూర్ జరిగింది. ఈ సైనిక కార్యాచరణలో మన వాయుసేన కీలకపాత్ర పోషించింది. పాకిస్థాన్ మారుమూల ప్రాంతాలు మురిద్కే, బహావల్‌పూర్‌ల్లో ఉన్న ఉగ్రశిబిరాలను నేలమట్టంచేసి, అపారనష్టం కల్గించి మన యుద్ధ విమానాలు సు రక్షితంగా తిరిగి వచ్చిన పందర్భంలో తమ శక్తియుక్తులను ప్రదర్శించిన యుద్ధ వీరులను ఇప్పు డు జాతి సత్కరిస్తోంది. వీర్ చక్ర మన దేశ శౌర్య పతకాలలో మూడో అత్యున్నత స్థాయి పతకంగా ఉంది. వాయుసేనకు చెందిన తొమ్మండుగురు ఈ శౌర్య పతకాలు పొందుతారు. వాయుసేనకు చెం దిన తొమ్మండుగురికి వీర్‌చక్ర, ఒక్కరికి శౌర్య చక్ర, 26 మంది వాయుసేన విశిష్ట పతకాలు ప్రకటించారు. వీర్ చక్ర అవార్డుల విజేతలు వీరే: గ్రూప్ క్యాప్టెన్ ఆర్ఎస్ సిదూ మనీష్ అరోరా, అనిమేష్ పత్ని, కుమార్ కర్లా, వింగ్ కమాండర్ జాయ్ చంద్ర, స్క్వాడ్రన్ లీడర్స్ సార్థక్ కుమార్, సిద్ధాంత్ సింగ్, రిజ్వాన్ మాలిక్, ఫ్లైయిట్ లెఫ్టినెంట్ ఎఎస్ ఠాకూర్ ఉన్నారు.

## విజయవాడలో 79వ స్వాతంత్ర్య
## దినోత్సవ వేడుకలు



భారత 79వ స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు విజయవాడలో అట్టహాసంగా జరిగాయి. నగరంలోని మున్సిపల్ స్టేడియంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మువ్వన్నెల జెండాకు వందనం చేసి, పోలీసుల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో స్టేడియం అంతా పర్యటించిన ముఖ్యమంత్రి, పరేడ్‌లో పాల్గొన్న సాయుధ బలగాల కవాతును పరిశీలించారు. ఈ క్రమంలో ప్రజలకు, విద్యార్థులకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. ఈ వేడుకల్లో భాగంగా నిర్వహించిన వివిధ ప్రభుత్వ శాఖల శకటాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పోలీసు బెటాలియన్లు, ఎన్‌సీసీ విద్యార్థులు చేసిన కవాతు ఆకట్టుకుంది. స్వాతంత్ర్య వేడుకలను వీక్షించేందుకు నగర పౌరులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో స్టేడియానికి తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అర్ధాంగి నారా భువనేశ్వరి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా సహా పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్కూల్ బ్యాగుల బహుకరణ



**చందుర్తి, ఆగష్టు 15.(మన వార్త ప్రతినిధి)**
చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామం లో ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలోని 32 మంది విద్యార్థిని విద్యార్థులకు స్థానిక ఎగుమామిడి కృష్ణారెడ్డి కుమార్తె సాయి స్మితా రెడ్డి పుట్టినరోజు సందర్భంగా స్కూల్ బ్యాగులను బహుకరించారు. ఈ సందర్భంగా సాయి స్మిత రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత విద్యావంతులై పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు భార్గవి మాట్లాడుతూ,స్వాతంత్ర్య దినోత్సవం రోజునే సాయి స్మిత పుట్టినరోజు కావడం ఆనందంగా ఉందని, తల్లిదండ్రులు, విద్యా ప్రేమికులు పాఠశాలకు విరివిగా విరాళాలు ఇవ్వడానికి ముందుకు వచ్చి పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం తరఫున సాయి సునీత ని శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భార్గవి, ఉపాధ్యాయులు రామస్వామి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ సునీత, కృష్ణారెడ్డి, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు...



**నిజాంపేట్, ఆగస్టు 15 ,( వార్త ప్రతినిధి రాజు)**
నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 17వ డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీ ఆగం రాజు ముదిరాజ్ 79వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా తమ కార్యాలయం మరియు సిద్ధి వినాయక మండపం వద్ద జాతీయ జెండా ఎగరవేసి కాలనీవాసులకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, కాలనీ వాసులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## ఘనంగా స్వతంత్ర దినోత్సవం వేడుకలు



**కుత్బుల్లాపూర్, ఆగష్టు 15( మన వార్త ప్రతినిధి రాజు)**
79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా 130 డివిజన్ సుభాష్ నగర్ లోని పలు కాలనీలలో ఏర్పాటు చేసిన జెండా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత్ రెడ్డి పాల్గొని జెండా ఎగరవేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సోమన్న , శ్రీధర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ హరి కిరణ్ పటేల్, మైనారిటీ అధ్యక్షులు యాసీన్, ఉపాధ్యక్షులు నాగేష్ రెడ్డి, చందు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కరణ్, గఫార్, నరసింహారెడ్డి, శ్యామ్, సీతారాం రెడ్డి, ఇన్నారెడ్డి, నరసింహ గౌడ్, అప్సర్,హరి, మహిళ నాయకురాలు నాగ శిరోమణి, ప్రసన్న, సువర్ణ, సంతోషి, యూత్ నాయకులు శ్యామ్, వెంకట్, సాయి, అష్రాఫ్, అమాల్, నాగబాబు, కరీం, ఆరిఫ్, జానీ, సన్నీ, మనీ, శ్రీకాంత్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## వేములవాడలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..



**వేములవాడ, ఆగస్టు 15 (మన వార్త ప్రతినిధి):**
విద్యార్థుల దేశభక్తి ప్రదర్శన స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా, వేములవాడ పట్టణంలోని పాఠశాల విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలకు ముగ్ధులయ్యారు. వారు జాతీయ గీతాలాపనతో జాతీయ జెండాను ఆవిష్కరించారు. తరువాత, విద్యార్థులకు స్వీట్లు మరియు బహుమతులు పంపిణీ చేశారు. పట్టణంతో పాటు గ్రామాల్లోనూ వాతావరణం విద్యార్థుల దేశభక్తి గీతాలు మరియు నినాదాలతో నిండిపోయింది.

## యూరియా కోసం బార్లు తీరిన రైతులు...



**చేగుంట ఆగష్టు 15(మన వార్త ప్రతినిధి)**
ప్రభుత్వం ఓవైపు రైతులకు యూరియా కొరత లేదని రైతులకు సరిపడా యూరియా ఉన్నదని అంటున్న ఇక్కడ మాత్రం యూరియా కోసం రైతులు బారులు తీరారు, చేగుంట మండల కేంద్రంలోని మకరాజుపేట రోడ్ లో ఉన్న ఆగ్రో రైతు సేవ కేంద్రం వద్ద ఉదయం నుండి రైతులు యూరియా కోసం బారులు తీరారు, ఆగ్రో రైతు సేవ కేంద్రంలో యూరియా నిల్వ ఉన్నప్పటికీ ఒకరికి రెండు యూరియా సంచులు మాత్రమే ఇవ్వడంతో రైతులు బారులు తీరారు, ఆగ్రో రైతు సేవ కేంద్రం వద్ద యూరియా కోసం రైతులు బారులు తీరి నిలబడడంతో విషయం తెలుసుకున్న టిఆర్ఎస్ మండల అధ్యక్షులు నారాయణరెడ్డి అక్కడికి వెళ్లి రైతులతో మాట్లాడి యూరియా సమస్యను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి సర్కార్ గద్దెనెక్కిన నుండి రైతులకు అనేక రకాల సమస్యలు ఎదురవుతున్నాయనిగత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్తు సకాలంలో ఎరువులు అందించి రైతులను ఆదుకున్న ఘనత కేసిఆర్ ప్రభుత్వానికి దక్కిందని ఆయన తెలిపారు, ఎద్దేడిసిన వ్యవసాయం రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదని, రైతుల ఉసురుతలిగి రేవంత్ సర్కార్ గద్దెకులడం తప్పదని, రేవంత్ సర్కారుకు పతనం ప్రారంభమైందని ఆయన అన్నారు, రైతులకు సరిపడా యూరియా అందజేయాలని పచ్చని పొలాలు ఉండాలని కాలేశ్వరం కడితే చిన్నపరను చూపించకుండా కూలేశ్వరం అనుకుంటూ టైంపాస్ చేస్తున్న సీఎం రేవంత్ పద్ధతి మార్చుకోవాలని ఆయన ఆగ్రామ్ వ్యక్తం చేశారు,రైతులు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఎక్కడ కూడా రైతులకు ఎరువుల కోసం ఇబ్బందులు కలగలేదని ఇప్పుడు మాత్రం ఎరువుల కోసం గంటల తరబడి వరసలో నిలబడిన పరిస్థితి ఏర్పడుతుందని చేగుంట మండల కేంద్రానికి వచ్చి ఉదయం నుండి వరుసలో ఉన్న యూరియా బస్తాండ్ దొరకడం లేదని వారు వాపోయారు, ఇతర మండలాలకు వెళ్లి యూరియా బస్తాలు అడిగితే మీ మండలంలో మీకే ఇస్తారని వెళ్లగొట్టడం జరుగుతుందని వారు ఆవేదనహొవ్యక్తం చేశారు.

## వేములవాడ రాజన్న సేవలో దసరా సినిమా డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల



**వేములవాడ , ఆగస్ట 15 (మన వార్త ప్రతినిధి )**
వేములవాడ శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి వారిని శుక్రవారం దసరా సినిమా డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికి ఇష్టమైన కోడె మొక్కులు చెల్లించుకున్నారు. స్వామి వారి దర్శనం తర్వాత నాగిరెడ్డి మండపంలో అర్చకులు వేద పండితులు వారిని ఆశీర్వదించి వారికి ప్రోటోకాల్ సీనియర్ అసిస్టెంట్ బొడుసు మహేష్ యాదవ్ శేష వస్త్రం కప్పి ప్రసాదం అందజేశారు. మీడియాతో డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల మాట్లాడుతూ. హీరో నానితో ప్యారడైజ్ సినిమా చేస్తున్నానని, అది పూర్తికాగానే మెగాస్టార్ చిరంజీవితో సినిమా ఉందన్నారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని సంవత్సరానికి రెండు సార్లు దర్శించుకుంటానని, స్వామి వారి ఆలయం అభివృద్ధి బాగా జరిగిందని, స్వామి వారి దర్శనం చాలా బాగా జరిగిందని అన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్, ఆది శ్రీనివాస్..



**–ఉత్తమ సేవలు అందించిన అధికారులు, సిబ్బందికి ప్రశంస పత్రాలు పంపిణీ.....**

**వేములవాడ , ఆగస్టు 15 (మన వార్త ప్రతినిధి )**
దేశ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా క్యాంప్ ఆఫీస్, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా జాతీయ జెండాను ఆవిష్కరించి, వందనం చేశారు. జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణలోని మైదానంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య వేడుకలకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా పోలీసుల నుంచి వందనం స్వీకరించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి, వందనం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలను వెల్లడించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఉత్తమ సేవలు అందించిన అధికారులు, సిబ్బందికి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే తదితరులు ప్రశంసా పత్రాలు పంపిణీ చేసి, అభినందించారు. ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు. లబ్ధిదారులకు కుట్టు మిషన్ల పంపిణీజిల్లాలోని 495 మంది ముస్లిం మహిళలు, ఏడుగురు క్రిస్టియన్ మహిళలకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే తదితరులు కలిసిహొపంపిణీ చేశారు.

## వేములవాడ మండల హమాలీ కార్యాలయం ముందున పొలాస నరేందర్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు



**వేములవాడ , ఆగస్టు 15 (మన వార్త ప్రతినిధి )**
శుక్రవారం రోజు 79' వ ' భారత స్వాతంత్ర్య దినోత్సవం శుభసంధర్భంగా,వేములవాడ బైపాస్ రోడ్డులోని హమాలీ కార్మిక కార్యాలయం ముందున సంఘ అధ్యక్షులు పొలాస నరేందర్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.బ్రిటీష్ వారు వ్యాపారం కోసం మనదేశానికి వచ్చి 200 సం!!మన దేశంలోనే తిష్ట వేసి,మన దేశాన్ని ఆక్రమించుకొని,మనను అష్టకష్టాలు పెట్టి,మన శ్రమను దోసుకొని,మన దేశ సంపదను బ్రిటిష్ దేశానికి తరలించుకుంటున్న సందర్భంగా,మన దేశ సంపదను బ్రిటీష్ దేశానికి తరలించవద్దని,మన దేశం విడిచి వెళ్లాలని ఎంతో మంది మహాను బావులు పోరాటాలు చేసి ,పోరాటంలో వారి ప్రానాలను,భార్య పిల్లలను,ఆస్తులను కోల్పోవడమే కాకుండా,చిత్రహింసలకు గురైనారని,ఏండ్ల తరబడి జైళ్లలో మగ్గినారని,బ్రిటిష్ వారి లాటీలకు, తూటాలకు ఎదురు నిలిచి 15 ఆగష్టు 1947 న మనకు స్వాతంత్ర్యాన్ని తెచ్చి పెట్టిన మహానుభావుల కృషిని,త్యాగాలను పొలాస నరేందర్ కొనియాడారు.దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రాణాలర్పించిన ఆ మహనీయులకు హమాలీ కార్మిక సంఘం ఘనంగా నివాళులు అర్పించారు.స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను,ఆదర్శాలను,సిద్ధాంతాలను కొనసాగించాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను కోరుతూ,స్వాతంత్ర్య ఫలాలు,రాజ్యాంగ ఫలాలు జనాభా దామాషా ప్రకారం బడుగు బలహనవర్గాలకు,అట్టడుగు వర్గాల వారికి దారిద్ర్య రేఖకు దిగువనున్న వారికి అందాలని,అప్పుడే స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రాణాలర్పించిన మహనీయుల కళలు,ఆశయాలు నెరవేరుతాయని నరేందర్ అన్నారు.జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమంలో పొలాస నరేందర్ సంఘ అధ్యక్షులతోపాటుగా, హమాలీ కార్మిక సంఘం అధ్యక్షులు గజ్జెల శేఖర్,ప్రధాన కార్యదర్శి గుండం బాలయ్య సంఘ నాయకులు ముక్కెర స్వామి,శంకర్,రాజయ్య,మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవం



**నిజాంపేట్, ఆగష్టు 15(మన వార్త ప్రతినిధి రాజు)**
79వ భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిజాంపేట్ వార్డు కార్యాలయం వద్ద సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అధితిగా లీడర్ కోలన్ నర్సింహా రెడ్డి పాల్గొని జాతీయ జెండాలు ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఆశీ. యాదయ్య, దస్తగిరి, బాలకృష్ణ,భాగ్యమ్మ, నర్సమ్మ, జీతయ్య, తదితరులుహొపాల్గొన్నారు.

## నిజాంపేటలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ సంబరాలు




**-జాతీయ నవైక్యతను పెంపొందించడానికి ఘనంగా తిరంగా ర్యాలీ..**

**నిజాంపేట్, ఆగష్టు15 (మన వార్త ప్రతినిధి రాజు)**
79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా నిజాంపేట భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో జాతీయ నవైకృత భావాన్ని పెంపొందించడానికి బండారి లేఅవుట్ శ్రీ దక్షిణముఖ అభయాంజనేయ స్వామి దేవాల యం నుండి నిజాంపేటలోని హనుమాన్ టెంపుల్ వరకు నిజాంపేట లోని వివిధ కాలనీయులైన బండారి లేఔట్, రెడ్డి రెవెన్యూ, ఈశ్వర్ విల్లాస్ , ఇందిరమ్మ కాలనీ, కేటీఆర్ కాలనీ నుండి నిజాంపేట మెయిన్ రోడ్డు మీదుగా తిరంగా బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది తిరంగా ర్యాలీ అనంతరం నిజాంపేట బస్టాండ్ వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టడం జరిగింది .జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి శ్రీమతి కొల్లి మాధవి , జిల్లా ఇన్చార్జ్ అధ్యక్షుడు డాక్టర్ మల్లారెడ్డి , కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కన్వీనర్ శేఖర్ యాదవ్ తో పాటుగా వివిధ రాష్ట్ర జిల్లా స్థానిక నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ కు సంబంధించిన వివిధ కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## బాచుపల్లి గ్రామంలో జెండా ఆవిష్కరించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



**నిజాంపేట్, ఆగష్టు 15(మన వార్త ప్రతినిధి రాజు)**
79 వ స్వాతంత్ర్యం దినోత్సవం సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి గ్రామంలోలి ఏర్పాటు చేసిన జెండా వందన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని జెండాను ఆవిష్కరించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి . అనంతరం హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ సమరయోధుల పోరాట బలం.,అమర వీరుల త్యాగఫలం బ్రిటీష్ పాలకులపై తిరుగులేని విజయం,మన స్వాతంత్ర్య దినోత్సవం,సామ్రాజ్యవాదుల సంకెళ్లు తెంచుకుని,భరతజాతి విముక్తి పొందిన చరిత్రాత్మకమైన రోజు అని స్మరించుకుంటూ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మరియు గ్రామ వాసులుహొపాల్గొన్నారు.

## కూకట్ల ఐలయ్య మొదటి సంవత్సరీకంకార్యక్రమంలో టీజేఎంయు జిల్లానాయకుల ఘన నివాళి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఆగస్ట్ 15 (మన వార్తా ప్రతినిధి)**
కొత్తగూడెం కూలిలైన్‌లో కూకట్ల ఐలయ్య మొదటి సంవత్సరీకాన్ని పురస్కరించుకొని తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ (టీజేఎంయు) నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. పూలమాలలు వేసి ఆయన ప్రతిమకు అభివందనాలు చేశారు. ఈ కార్యక్రమంలో టీజేఎంయు జిల్లా అధ్యక్షుడు కురుమల శంకర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జక్కుల ఫాల్గుణ, జిల్లా ఉపాధ్యక్షుడు కత్తి బాలకృష్ణ, రాష్ట్ర నాయకుడు కొప్పుల రమేష్, జిల్లా నాయకుడు జక్కుల సంపత్, కుటుంబ సభ్యులు జక్కుల విజయ్ కుమార్, జక్కుల రాజు, కూకట్ల కిషోర్ తదితరులు పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షుడు కురుమల శంకర్ మాట్లాడుతూ "కూకట్ల ఐలయ్య సామాజిక సేవలో ఎప్పటికీ గుర్తుండిపోయే వ్యక్తి. ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేశారు. ఆయన త్యాగాలు, సేవలు యువతకు ప్రేరణగా నిలుస్తాయి" అని ఆయన అన్నారు.

## ప్రెస్ క్లబ్ లో 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు




**కుత్బుల్లాపూర్, ఆగష్టు15,(మన వార్త ప్రతినిధి రాజు)**
సూరారం లోని కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ ఆవరణలో ఏర్పాటుచేసిన జాతీయ జెండాను మేడ్చల్ జిల్లా జర్నలిస్టు సంఘం , ( టి యు డబ్ల్యూ జే ) అధ్యక్షులు గడ్డమీది బాలరాజు ఎగరవేశారు. ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పి సాయి బాబా ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు స్వతంత్ర వేడుకల ప్రాముఖ్యతపై ప్రసంగించారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు దయాకర్ రెడ్డి, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు రాజేందర్, కల్కి మూర్తి, కోశాధికారి శేషారెడ్డి, సీనియర్ జర్నలిస్టులు గ్రంథాలు, మల్లేష్, సైదులు, నాగబాబు, సుగ్రీవుడు, సంతోష్, శోభన్, శ్రీనివాస్, రవీందర్, పెంటయ్య, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమసేవా ప్రశంసాపత్రాన్ని అందుకున్న ఇంటెలిజెన్స్ కానిస్టేబుల్ ముల్లపాటి మురళి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 15( మన వార్తా ప్రతినిధి):**
భద్రాద్రికొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం బాధ్యతాయుత విధి నిర్వహణ, కృషికి ఉన్నతాధికారుల చేతుల మీదుగా పోలీస్ ఇంటెలిజెన్స్ కానిస్టేబుల్ ముల్లపాటి మురళి ప్రశంసలు అందుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో అట్టహాసంగా జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో తెలంగాణరాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , భద్రాద్రి కొత్తగూడెంజిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ సూపరిమింటెంట్ రోహిత్ రాజు చేతుల మీదుగా ఉత్తమసేవా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. భవిష్యత్తులో మరెన్నో సేవా ప్రశంస పత్రాలు అందుకోవాలని జూలూరుపాడు మండలం ప్రజలు ఆకాంక్షించారు. జూలుపాడు పోలీస్ సిబ్బంది అభినందించినారు.

## స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**గజ్వేల్ ఆగస్ట్ 15 మన వార్త ప్రతినిధి**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రజ్ఞాపూర్ ఏసీపీ, ఆఫీసుల్లో, నరసింహులు,గజ్వేల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గజ్వేల్ సిఐ రవికుమార్, గజ్వేల్,ట్రాఫిక్, పోలీస్ స్టేషన్లో, సీఐ, మురళి, జాతీయ జెండాను ఆవిష్కరించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశమంతటా ఈరోజు ఆనందంగా జరుపు కుంటున్న స్వాతంత్ర్య దినోత్సవానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని మనం ఒక అందమైన ప్రశాంతమైన జీవితాన్ని ఇవ్వడానికి ఎంతో మంది త్యాగధనుల పుణ్యఫలం స్వాతంత్ర్య సమరయోధుల ప్రాణత్యాగం వలన స్వాసంత్రం సిద్ధించిందని స్వాతంత్ర్య వచ్చిన స్వయం పాలనలో మన దేశం ఎంతో అభివృద్ధి చెందిందని మనము కూడా ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ నీతి నిజాయితీగా సేవలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐలు ముత్యం రాజు రూరల్ సీఐ మహేందర్ రెడ్డి ఎస్సైలు యాదవ రెడ్డి ,రఘుపతి,ప్రేమ్ దీప్ ఏఎస్ఐలు గోపాల్ గౌడ్ ఊమార్ ట్రాఫిక్ జగదీశ్వర్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పరమేశ్వరి టీవీ ఏస్ లో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ లో గత సంవత్సర కాలంగా వేములవాడ చుట్టూ పరివాహక ప్రాంతాల ప్రజలకు అందుబాటులో ఉంటూ టు విలార్ రంగంలో దూసుకుపోతున్న పరమేశ్వరి టీవీ ఏస్ వేములవాడ వారి ఆధ్వర్యంలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. షో రూమ్ ప్రోప్రైటర్స్ మోటూరి మధు, ప్రవీణ్ మాట్లాడుతూ షో రూమ్ ప్రారంభించిన అనతి కాలంలో నే మమ్మల్ని మా షో రూమ్ నీ ఆదరించిన వేములవాడ పట్టణ మరియు పరివాహక ప్రాంతాల ప్రజలకు 79 వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో షో రూమ్ స్టాఫ్ పాల్గొనడంహొజరిగింది.

## అంబేద్కర్ విగ్రహం వద్ద 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 15( మనవార్త ప్రతినిధి)**
ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఎగురవేసిన ఎస్సై మాలోత్ రమాదేవి 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సుజాతనగర్ మండల కేంద్రంలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా జరిగాయి, ఈ వేడుకలు ప్రముఖ అంబేద్కర్ వాది వేల్పుల భాస్కర్ అధ్యక్షతన అంబేద్కర్ నగర్ కాలనీ వాసుల ఆధ్వర్యంలో నిర్వహించారు, ముఖ్య అతిథి ఎస్సై మాలోత్ రమాదేవి జెండాను ఎగరవేశారు, పాల్గొన్న అందరూ జాతీయ గీతాన్ని ఆలపించారు ,ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ..స్వాతంత్ర సాధన ఉద్యమంలో ఎంతోమంది మహానుభావులు వారి ప్రాణాలను అర్పించి మనకు స్వేచ్ఛను అందించారని, వారిని అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు, దేశానికి రాజ్యాంగం రచించిన అంబేద్కర్ ఆ రాజ్యాంగంలో అందరికీ సమాన హక్కులు కల్పించారని ,ఆ చట్టాలపై అందరూ అవగాహన పెంచుకోవాలని కోరారు ,ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చింతలపూడి రాజశేఖర్ ,సిపిఐ మండల నాయకులు బొడ్డు కేశవరావు, వీర్ల మల్లేష్ ,మరియు మాదిగ ఐక్యవేదిక మండల కార్యదర్శి గుండేటి వెంకట రాములు, సహాయ కార్యదర్శి కేసు పాక వెంకటేశ్వర్లు ,మాజీ కో ఆప్షన్ నెంబర్ సయ్యద్ మీరాభి , ప్రముఖ రిపోర్టర్ మేకల వెంకటేశ్వర్లు ,గుండేటి గోపయ్య, తోకల వెంకటేశ్వర్లు ,వేల్పుల రాజు ,దంసలపూడి గాంధీ ,ఈట వెంకట సాయి, కేసు పాక శ్రీను, మాజీ ఎంపిటిసి మూడు గణేష్ ,నాగేశ్వరరావు, దొడ్డ వెంకన్న ,గుర్రం పవన్, తేలూరి ముత్తయ్య ,మార్కు రాజు, కుక్క ముడి ప్రసాద్ ,కేసు పాక పుల్లయ్య ,కుక్కముడి వెంకటేశ్వర్లు, కాకటి సుందరం, గుర్రం భార్గవ్ ,కత్తి మనోజ్, కవులూరి జగన్, కుక్కమూడి సాత్విక్ ,వేల్పుల బాయమ్మ ,షేక్ షకీల ,కత్తి పుల్లమ్మ ,కుక్క ముడి అంజమ్మ, గుర్రం ఆరోగ్యం ,దంసలపూడి ఉమా ,మంద వెంకటమ్మ ,కుక్కమూడి దుర్గ, సాంబశివరావు ,కవులూరి అరుణ , కేసు పాక సీతారాములు ,అక్బర్, సయ్యద్ బాబు ,ఎస్.కె అజ్జు తోపాటు పోలీస్ స్టేషన్ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్న మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్



**నిజాంపేట్, ఆగష్టు15(మన వార్త ప్రతినిధి రాజు)**
స్వతంత్ర దినోత్సవం సందర్భంగా నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు కాలనీలలో నిర్వహించిన 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలకు మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు ప్రణయ ధనరాజ్ యాదవ్, కాసాని సుధాకర్, పెద్ది రెడ్డి సుజాత, బాలాజీ నాయక్, రవి కిరణ్, ముఖ్యఅతిథులుగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రజలందరికీ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆగస్టు 15న జాతీయ జెండా ఎగురవేసి, స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన వీరులకు నివాళులు అర్పిస్తున్నాం అని తెలిపారు. భారత స్వాతంత్ర పోరాటం ఒక అలుపెరగని పోరాటం, ఎందరో అమర వీరుల ప్రాణ త్యాగాలకు ప్రతీక అని అన్నారు. ఎందరో యోధులు వారి ప్రాణాలు పణంగా పెట్టి స్వాతంత్రాన్ని సాధించారని గుర్తుచేశారు. స్వతంత్ర దినోత్సవం సందర్భంగా మన దేశ ఔన్నత్యాన్ని చాటి చెప్పాలని అన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు,బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు,నాయకులు, ఉద్యమకారులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళు ,, కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## సెంట్ పీటర్స్. టాలెంట్ స్కూల్ లో 79 వ స్వాతంత్ర దినోత్సవాలు ఘనంగా నిర్వహించారు



**గజ్వేల్ ఆగస్ట్ 15, మన వార్త ప్రతినిధి**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని తూప్రాన్ రోడ్లో గల సెంట్ పీటర్స్. టాలెంట్ స్కూల్ 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మువ్వన్నెల జెండా ఎగురవేసిన ప్రిన్సిపల్ ఫాదర్ ఫీలిక్స్ అనంతరం రజిని కరస్పాండెంట్ సేవియర్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు నృత్య ప్రవేశం చేసి స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా చిన్నారులు నృత్య ప్రదర్శన నిర్వహించారు అనంతరం స్వాతంత్ర దినోత్సవ విశిష్టతనుతెలిపారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ స్వతంత్రానికి అక్షరాల 79 సంవత్సరాలు. స్వేచ్ఛను ప్రసాదించిన ప్రతి ఒక్క స్వాతంత్రసమరయోధుడు త్యాగం చిరస్మరణీయం అని అన్నారు ఎందరో స్వాతంత్ర సమరయోధుల త్యాగఫలం నేడు మనం జరుపుకుంటున్న స్వాతంత్ర దినోత్సవం అని అన్నారు వారు చేసిన త్యాగాలను గుర్తు చేసుకుంటూ ముందున్న భావితరాలకు జాతీయ సమైక్యతను చాటుతూ ఐక్యమత్యంతో ముందుకు సాగాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో ఉపాధ్యాయులు పిఈటి యాజమాన్యం సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. విజ్ఞాన్స్ బోట్రీ స్కూల్ లో స్వతంత్ర దినోత్సవ వేడుకలు.

## విజ్ఞాన్స్ బోట్రీ స్కూల్ లో స్వతంత్ర దినోత్సవ వేడుకలు



**నిజాంపేట్, ఆగష్టు15(మన వార్త ప్రతినిధి రాజు)**
నిజాంపేట్ విజ్ఞాన్ బోట్రీ స్కూల్ లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ వైష్ణవి కాసర్ల విచ్చేసి జాతీయ పథకాన్ని ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపల్ పద్మజ మాట్లాడుతూ ఎంతో మంది వీరుల త్యాగ ఫలితంగా వచ్చిన స్వాతంత్ర్యాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలి అని, ముఖ్యంగా విద్యార్థులు చక్కగా చదువుకొని అన్ని రంగాల్లో దేశాన్ని అభివృద్ధి పరచాలని, అందుకు విజ్ఞాన్ స్కూల్ వారిని నిరంతరం అన్ని విధాలుగా ప్రోత్సహిస్తున్నదని తెలియజేశారు. విజ్ఞాన్ స్కూల్ వైస్ చైర్ పర్సన్ రాణి రుద్రమదేవి మాట్లాడుతూ,ముందుగా అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియ చేశారు. విద్యార్థులు చక్కటి భావి భారత పౌరులు, రేపటి నాయకులుగా రూపొందాలంటే చక్కగా చదువుకొని డాక్టర్లు, ఇంజనీర్లు, శాస్త్రజ్ఞులు,ఇలా అన్ని రంగాల్లో పేరుగాంచాలని, దేశానికి పేరు తేవాలని, యోగా చేయటం, ఆటలు ఆడటం ద్వారా మానసిక, శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకొని, సమయం వృధా చేయకుండా బాగా చదవాలని, తాము కోరుకున్న రంగంలో పేరుగాంచాలి అని తెలియజేశారు. ప్రత్యేక అతిథిగా విచ్చేసిన డాక్టర్ వైష్ణవి మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకోవాలంటే పౌష్టికాహారాన్ని తీసుకొని, మంచి ఆరోగ్యం కలిగి ఉండాలని తీసుకోవాలని సూచించారు. తరువాత వివిధ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం గావించారు. సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులుఅందరినీ అలరించారు. వందన సమర్పణతో కార్యక్రమం ముగించారు.

## ఘనంగా నిర్వహించిన 79 వ స్వాతంత్ర దినోత్సవం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 15 (మనవార్త ప్రతినిధి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మండల పరిధిలోగల రామవరం బస్టాండ్ సెంటర్లో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగిన ఈ కార్యక్రమంలో అజ్మీర బాలాజీ నాయక్ అధ్యక్షత హించగా శ్రీమతి వెల్లదండి చంద్రకళ పతాకావిష్కరణ కావించారు, ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ రామవరం బ్రాంచ్ కార్యదర్శి మర్రి గోపికృష్ణ. సిపిఐ పార్టీ టు టౌన్ పరిధిలో గల ప్రజా సంఘాల నిర్మాణ కార్యదర్శి అభ్యుదయ కవి తూముల శ్రీనివాస్,పాల్గొని ప్రసంగిస్తూ 79 సంవత్సరాల స్వతంత్ర భారతదేశం ప్రపంచంలోనే అత్యంత శక్తివంత దేశంగా ఎదిగిందని అందుకు అమరవీరులు లాలజపతిరాయ్ భగత్ సింగ్ రాజు గురు సుఖదేవ్ అల్లూరి సీతారామరాజు సుభాష్ చంద్రబోస్ ఆజాద్ చంద్రశేఖర్ లాంటి మహనీయుల త్యాగ ఫలితమే మనం అనుభవిస్తున్న స్వాతంత్ర ఫలాలు అని వారి స్ఫూర్తితో భారత పౌరులుఒక సైనికుడులాగ అప్రమత్తంగా ఉండాలని భారతదేశానికి ఎటు నుండి శత్రుదాడి జరుగుతుందో నాని అప్రమత్తంగా ఉండాలని వెల్కమ్ లో హేల్గాం దుర్ఘటన అందుకు నిదర్శనం భారత సైనికులు ఎంతో చాకచక్యంగా ఉండి పాకిస్తాన్ ఉగ్రవాద స్థావరాలను మట్టు పెట్టడం ఆపరేషన్ సింధూర్ ప్రపంచానికి ఒక వార్నింగ్ లాంటిదని భారతదేశం జోలికి రావాలంటే ఆశామాసి కాదన్నది ప్రపంచానికి అర్థమైన సంఘటనని వారు అభివర్ణించారు,ఈ కార్యక్రమంలో టు ఇంక్లైన్ శాఖ కార్యదర్శి అంకుష్ వివిధ పార్టీల నాయకులు ఆవునూరు చందర్, లంబాడి సీతారాములు, అనంత వెంకటరమణ, మహినుద్దీన్ దయాకర్, జగదీష్, రాజారామ్, జంజర్ల కృష్ణమూర్తి, అవుదుర్తి శివ, మణి,తదితరులు పాల్గొన్నారు,

## ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**వేములవాడ , ఆగస్టు 15 (మన వార్త ప్రతినిధి )** వేములవాడ పట్టణంలో శుక్రవారం 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నేషనల్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఇన్ ఇండియా (ఎన్యుజేఐ) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కోడం కనకయ్య జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం సీట్లు పంపిణీ చేసుకొని, స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో ఉపాధ్యక్షులు ఏనుగుల శ్రీనువాస్, గున్నాల నరేష్ సంయుక్త కార్యదర్శి కోడం సురేష్ సహాయ కార్యదర్శి చిలుక దేవదాసు తాటిపల్లి నర్సింహా స్వామి, నూక సంతోష్, చిలుక బాబు పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

## రాందేవ్ రావు హాస్పటల్లో 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు



**కూకట్పల్లి, ఆగష్టు 15( మన వార్త ప్రతినిధి రమేష్)** రాహదేవ్ రావు హాస్పటల్ నందు 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి రాందేవ్ రావు హాస్పటల్ చైర్మన్ విక్రందేవ్ రావు జాతీయ జండా ఎగరవేసి తన సందేశాన్ని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశం అభివృద్ధి చెందుతూ విధంగా మరియు హాస్పిటల్ కూడా అబివృద్ధి చెందుతు మరింత ముందుక తీసుకెళ్లాలని , హాస్పటల్ అభివృద్ధికి సహకారాలు అందిస్తున్న, అడ్మిన్ కి, నర్స్, హౌస్ కీపింగ్, సెక్యూరిటీ , మరియు అందరూ స్టాఫ్ కి కృతజ్ఞతలు తెలియ చేశారు. అదేవిధంగా డాక్టర్ కే కరుణాకర్ ఎండి మాట్లాడుతూ హాస్పిటల్లో రాబోతున్న క్యాన్సర్ హాస్పిటల్ గురించి మరియు గుండె ఆపరేషన్ విభాగం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది అందరూ పాల్గొన్నారు అని హాస్పిటల్స్ సీఈవో డాక్టర్ యోబ్ తెలిపారు.

## ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో స్వతంత్ర దినోత్సవ వేడుకలు



**మన వార్త రిపోర్టర్ ఆగస్ట్ 15 కూకట్పల్లి** శుక్రవారం స్వతంత్ర దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ,ఎమ్మెల్సీ నవీన్ కుమార్ కూకట్ పల్లి డివిజన్ క్యాంపు ఆఫీస్ లో జాతీయ జెండా ఎగురవేసి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.. ఎందరో త్యాగధనుల పోరాట ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ స్వతంత్ర మని వీరుల త్యాగాలను భావితరాలకు తెలిసేలా ఉపాధ్యాయులు తల్లిదండ్రులు కృషి చేయాలని ఈ సందర్భంగా కోరారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, ప్రభాకర్, విష్ణు, శంకర్, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## బూచనెల్లి లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**జహీరాబాద్, ఆగష్టు 15 (మన వార్త)**: జహీరాబాద్ మండలం బూచనెల్లి గ్రామంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. గ్రామంలో ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం స్థానికులకు మిఠాయిలు, పండ్లు పంచారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బి దశరథ్, పంచాయతీ సెక్రటరీ అంభిక, నాయకులు ఖలీల్, లాజర్, మచ్చేందెర్, ముజ్జు, అజీమ్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు సుదర్శన్, సాయి కుమార్, శ్రీధర్, నిఖిల్, సాయి, దేవదాస్, ఆశప్ప, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ డాక్టర్ అవార్డు అందుకున్నవైద్యాధికారి రేఖ



**నార్సింగి ఆగష్టు 15(మన వార్తా ప్రతినిధి నరేందర్)** గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ లో నిర్వహించిన అవార్డు ప్రధాన ఉత్సవంలో భాగంగా నార్సింగి మండల వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ డీ. రేఖా "బెస్ట్ పెర్ఫార్మెన్స్ ఇన్ డ్యూటీస్" ప్రశంసాపత్రాని అందుకున్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్ వెంకట స్వామి, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, కలెక్టర్ రాహుల్ రాజ్ చేతుల మీదుగా నార్సింగి డాక్టర్ రేఖా కు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. డా. రేఖా విధి నిర్వహణలో అందించిన సేవలకు గుర్తింపుగా ప్రశంసా పత్రాన్ని అందించి, వారి సేవలను కొనియాడారు. భవిష్యత్తులో ప్రజలకు అందుబాటులో ఉంటూ ఇంకా మంచి సేవలను ప్రజలకు అందివ్వాలని అన్నారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, రాజకీయ నాయకులు వైద్యురాలు డా. రేఖా ను అభినందించారు. ప్రశంసా పత్రాన్ని అందుకున్న సందర్భంగా డా. రేఖా మాట్లాడుతూ తన సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వానికి, ఆరోగ్య శాఖ ఉన్నత అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో, మంచి పట్టుదలతో ప్రజలకు ఉత్తమ సేవలను అందిస్తానని, ప్రశంస పత్రాన్ని అందుకోవడం చాలా సంతోషంగా ఉందని పదీంతో బాధ్యతలు మరింత పెరిగాయని మండల వైద్యాధికారి డాక్టర్హారేఖా అన్నారు.

## పదవీకాలం పొడగింపు పై రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు



**-సింగిల్ విండో అధ్యక్షులు పోనగంటి సంపత్..**

**జమ్మికుంట, ఆగస్టు 15( మన వార్త ప్రతినిధి):** ప్రాథమిక సహకార పరపతి సంఘం పాలకవర్గం ,చైర్మన్ పదవి కాలం ఈనెల 14తో ముగియగా మరో 6 నెలల పాటు రాష్ట్ర ప్రభుత్వము పొడగించడం ఎంతో సంతోషకరమని సీఎం రేవంత్ రెడ్డికి, రాష్ట్ర ప్రభుత్వానికి జమ్మికుంట సింగిల్ విండో అధ్యక్షులు పొనగంటి సంపత్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మా కమిటీ ఎన్నిక జరిగి బాధ్యతలు చేపట్టి ఆరు సంవత్సరాలు అవుతుందన్నారు. నాటి నుండి నేటి వరకు సొసైటీ పరిధిలోని రైతులకు అందుబాటులో ఉంటూ ,వారి సమస్యలను పరిష్కరిస్తున్నామన్నారు . ఈ పొడిగింపు వలన రైతులకు మరో ఆరు నెలలు పాటు సేవ చేసే భాగ్యము కల్పించడం ఎంతో హర్షనీయమన్నారు. యూరియా కొంత కొరత ఉన్న మాట వాస్తవమేనని , ఒక రైతుకు ఒకటి రెండు బస్తాలు మాత్రమే ఇవ్వడం జరుగుతుందని, ఇచ్చేటువంటి యూరియా రైతుకు సరిపోనందున, రైతుల ఇబ్బందులను,సమస్యలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వము కొంత ఎక్కువ యూరియాను జమ్మికుంట సొసైటీకి సరఫరా చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘాల యూనియన్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వర్ రావు, సింగిల్ విండో ఉపాధ్యక్షులు తిరుపతిరెడ్డి, సొసైటీ సీఈఓ వొజ్జె రవీందర్ సొసైటీ పాలకవర్గం తదితరులు పాల్గొన్నారు.

## జహీరాబాద్ లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**జహీరాబాద్, ఆగస్టు 15 (మన వార్త):** జహీరాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, ప్రభుత్వ, కార్యాలయాల్లో, ప్రభుత్వ ప్రైవేట్ విద్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఎమ్మెల్యే మాణిక్ రావు, ఆర్డీఓ రాంరెడ్డి, ఎంపిడిఓ, తహసీల్దారు దశరథ్, డిఎస్పీ సైదా, సిఐ లు శివ లింగం, జక్కుల హనుమంతు, ఎస్ఐ లు పురపాలక సంఘం కమీషనర్ సుభాష్ రావు, ఆర్టీఓ, యంవిఐ లు వారి వారి కార్యాలయాల్లో జాతీయ జండాను ఆవిష్కరించి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి మిఠాయిలు పంచుకున్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ



**గజ్వేల్ ఆగస్టు 15 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో ఆర్యవైశ్య సంఘం నేతృత్వంలో ఆర్యవైశ్య మహాసభ గజ్వేల్ మండల అధ్యక్షులు జగ్గయ్యగారి శేఖర్, పట్టణ అధ్యక్షుడు అత్తెల్లి శ్రీనివాస్, ఆర్యవైశ్య నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని మువ్వన్నెల జెండా ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, డైరెక్టర్లు, ఉప్పల శ్రీనివాస్, మహంకాళి శ్రీనివాస్, కిరాణా అసోసియేష్ అధ్యక్షుడు సిద్ది బిక్షపతి,గజ్వేల్ మాజీ ఉపసర్పంచ్ నంగునూరి సత్యనారాయణ, సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్, మాజీ వైస్ ఎంపీపీ అత్తెల్లి లక్ష్మయ్య, గంగిశెట్టి వెంకటేశం, చీరాల రాజు ఉప్పల కృష్ణమూర్తి, కాశీనాథ్,గౌరీ శంకర్, సిద్ది నవీన్,జిల్లా ప్రసాద్,ఉమేష్,శ్రీహరి, జగ్గయ్యగారి శ్రీనివాస్, శ్రీధర్, సిరిపురం సత్యనారాయణ,విజయ్,నాగరాజ,నాగేంద్రం,శంకరయ్య, సిద్దేశ్వర, తదితరులు పాల్గొన్నారు.

## 79వ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు...



**-కోలన్ వీరేందర్ రెడ్డి...**

**నిజాంపేట్, ఆగష్టు15(మన వార్త ప్రతినిధి రాజు)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 18 వ డివిజన్లో ఏర్పాటుచేసిన స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 18 వ డివిజన్ మాజీ కార్పొరేటర్ కోలన్ వీరేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా కోలన్ వీరేందర్ రెడ్డి మాట్లాడుతూ స్వతంత్రం ఓ వరం అది మన పూర్వీకులు ఎందరో మహానుభావుల త్యాగంతో లభించింది. అలాంటి త్యాగలను స్మరించుకుంటూ ఘనంగా స్వతంత్ర దినోత్సవం వేడుకలు జరుపుకుందాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, నాయకులు, చిన్నపిల్లలు పాల్గొన్నారు.

## మహతి స్కూల్ 79 వ స్వాతంత్ర దినోత్సవాలు ఘనంగా నిర్వహించారు



**గజ్వేల్ ఆగష్టు 15 మనవార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని పిడిచేడ్ రోడ్డు గల మహతి స్కూల్ 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మువ్వన్నెల జెండా ఎగురవేసిన ప్రిన్సిపల్ మేడం శబానా గోపి సర్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు నృత్య ప్రవేశం చేసి స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా చిన్నారులు నృత్య ప్రదర్శన నిర్వహించారు అనంతరం స్వాతంత్ర దినోత్సవ విశిష్టతనుతెలిపారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ స్వతంత్రానికి అక్షరాల 79 సంవత్సరాలు. స్వేచ్ఛను ప్రసాదించిన ప్రతి ఒక్క స్వాతంత్రసమరయోధుడు త్యాగం చిరస్మరణీయం అని అన్నారు ఎందరో స్వాతంత్ర సమరయోధుల త్యాగఫలం నేడు మనం జరుపుకుంటున్న స్వాతంత్ర దినోత్సవం అని అన్నారు వారు చేసిన త్యాగాలను గుర్తు చేసుకుంటూ ముందున్న భావితరాలకు జాతీయ సమైక్యతను చాటుతూ ఐక్యమత్యంతో ముందుకు సాగాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో ఉపాధ్యాయులు పిఈటి యాజమాన్యం సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## భువనగిరిలో ఐవీఎఫ్ కార్యాలయం ప్రారంభించిన వంగపల్లి అంజయ్య స్వామి



**-ఐ వి ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ..**

**గజ్వేల్ ఆగస్టు 15 మన వార్త ప్రతినిధి** ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త ఆదేశానుసారం భువనగిరి పట్టణంలో నూతన కార్యాలయం ప్రారంభించి, అలాగే 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐవిఎఫ్ ధార్మిక పరిషత్ చైర్మన్ డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి హాజరై కార్యాలయం ప్రారంభోత్సవం చేశారు, కార్యాలయ ఆవరణంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు కార్యక్రమంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఐవిఎఫ్ భువనగిరి వ్యవస్థాపకులు కుకుటపు చంద్రశేఖర్ జెండా ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఐవిఎఫ్ ధార్మిక పరిషత్ చైర్మన్ డాక్టర్ వంగాపల్లి అంజయ్య స్వామి మాట్లాడుతూ ఇంటర్నేషనల్ వయసు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి పబ్బ చంద్రశేఖర్ ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో ఐవీఎఫ్ కార్యాలయాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అందులో భాగంగా భువనగిరిలో ఐ వి ఎఫ్ కార్యాలయం ఏర్పాటుకు సహకరించినటువంటి భువనగిరి పట్టణ ఐ వి ఎఫ్ వ్యవస్థాపకులు కుకుటపు చంద్రశేఖర్ అభినందించడం జరిగింది రానున్న రోజుల్లో ఐ వి ఎఫ్ బలోపితానికి తన వంతు సహకారం అందిస్తానని డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో ఐ వి ఎఫ్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు మరియు ఐ వి ఎఫ్ నాయకులు ఆర్యవైశ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రామాయంపేటలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**రామాయంపేటఆగష్టు 15 (మన వార్త ప్రతినిధి)**
రామయంపేట మండల కేంద్రంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు తహసిల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ రజనీకుమారి, సిఐ కార్యాలయం వద్ద సి ఐ వెంకటరాజా గౌడ్, పోలీస్ స్టేషన్లో ఎస్సై బాలరాజ్, మున్సిపల్ కార్యాలయం వద్ద కమిషనర్ దేవేందర్, వివిధ ప్రభుత్వ కార్యాలయాల వద్ద వివిధ శాఖల అధికారులు జాతీయ జెండాను ఎగరవేశారు ఈ సందర్భంగా సిఐ వెంకట రాజా గౌడ్, తహశీల్దార్ రజనీకుమారి లు మాట్లాడుతూ ఈరోజు ఆనందంగా, సంతోషంగా, స్వేచ్ఛగా బ్రతుకుతున్నామంటే ఎందరో మహానుభావుల ఆత్మ బలిదానాలేనని, మనం చేస్తున్న పనిలో వారికి నివాళులు అర్పించాలని, జెండా ఎగురుతున్న సమయంలో జెండాలో అమరులను స్ఫూర్తిగా తీసుకొని మనం గుర్తు చేసుకోవడం జరుగుతుందని ప్రతి ఉద్యోగి తన విధులను కర్తవ్యాన్ని శ్రద్ధతో నిష్ఠతో నిర్వహిస్తూ ముందుకు పోవాలని అన్నారు, ప్రజలు అనుకున్నట్టుగా మనం సేవలందిస్తే స్వాతంత్ర సమరయోధులకు నివాళులర్పించినట్లేనని వారు తెలిపారు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ ప్లాస్టిక్ ను నిషేధించాలని కోరారు, భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే సూచన ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వృద్ధులు పిల్లలు బయటకు వెళ్ళకూడదని, ఎవరైనా బయటకు వెళ్లాలంటే అత్యవసర సమయంలోనే వెళ్లాలని వారు ప్రజలకు సూచించారు.

## ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**చిన్న శంకరంపేట ఆగష్టు 15(మన వార్త ప్రతినిధి నరేందర్)**
చిన్న శంకరంపేట మండల కేంద్రంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా అంగరంగ వైభవంగా ఓ పండుగ వాతావరణం లో నిర్వహించారు, స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్ఐ నారాయణ గౌడ్, తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ మాలతి, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో దామోదర్, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల వద్ద ప్రిన్సిపల్ గీత, వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద వ్యవసాయ అధికారి లక్ష్మీ ప్రవీణ్, ఐకెపి కార్యాలయం వద్ద మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సౌజన్య, ఉపాధి హామీ పథకం కార్యాలయం వద్ద ఏపీఓ రాజ్ కుమార్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు దీప్లారాథోడ్, తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సాన సత్యనారాయణ, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు లక్ష్మారెడ్డి, గ్రంథాలయం వద్ద లైబ్రేరియన్ గణేష్, నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద పంచాయతీ కార్యదర్శి ప్రదీప్, లు జాతీయ జెండా ఎగరవేశారు, ఈ సందర్భంగా తహశీల్దార్ మాలతి, ఎంపీడీవో దామోదర్ లు మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల వద్ద జాతీయ జెండా ఎగరవేయడం జరిగిందని ఒక పండగ వాతావరణం స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించడం సంతోషంగా ఉందని వారు తెలిపారు, వాతావరణ శాఖ సూచన మేరకు ప్రజలంతా కూడా అప్రమత్తంగా ఉండాలని సమాచారం అందిస్తే సురక్షిత ప్రాంతాలకు తరలించడం జరుగుతుందని వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎంపీఓ గిరిజారాణి, ఇన్స్పెక్టర్ రాజు, జంగారాయి సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, చిన్న శంకరంపేట మాజీ సొసైటీ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి,మాజీ సర్పంచ్లు రామకృష్ణయ్య, ఎడ్లకిష్టయ్య, కుమార్ గౌడ్,రాజిరెడ్డి, మాజీ ఎంపీటీసీ వెంకటేశం, రాజాసింగ్, చిరంజీవి, మనోజ్ కుమార్, బిక్షపతి, చంద్రం, వివిధ శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## KG -PG సంస్థలలో జాతీయ జెండా ఎగరవేసిన డాక్టర్ విజయలక్ష్మి



**గంభీరావుపేట. ఆగస్టు 15 మనవార్త ప్రతినిధి.**
79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని కేజీ టు పీజీ సంస్థల అధిపతి ప్రొఫెసర్ విజయలక్ష్మి జాతీయ జెండా ఎగురవేశారు అనంతరం ఆమె మాట్లాడుతూ ఎంతోమంది స్వాతంత్ర సమరయోధుల త్యాగాల ఫలితమే మనకు ఈనాడు లభించిన స్వేచ్ఛ కావున ఎల్లప్పుడు వారిని స్మరించుకోవడం మన బాధ్యత అని తెలియజేశారు తెలంగాణలోనే మొదటిసారిగా ప్రభుత్వం కేజీ టు పీజీ విద్యా సంస్థలను ఏర్పాటు చేయడం ఇక్కడి విద్యార్థుల యొక్క వరమని విద్యార్థులంతా ఇట్టి సదుపాయాలను సరిగా వినియోగించుకొని తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకుని భవిష్యత్తు భారతదేశానికి బాసటగా నిలవాలని పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమములో ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు ఉపాధ్యాయులు, ఇతర బోధన బోధనేతర సిబ్బంది , ప్రజా ప్రతినిధులు, పుర ప్రముఖులు, పత్రికా సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ



**గజ్వేల్ ఆగస్టు 15 మన వార్త ప్రతినిధి**
భారత స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరించి ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు, జాతీయ జెండా ఆవిష్కరించిన అనంతరం సీనియర్ న్యాయవాది తలకొక్కుల రాజు మాట్లాడుతూ అందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు, ఎందరో త్యాగమూర్తుల త్యాగఫలం భారత స్వాతంత్రం అని, ప్రతి ఒక్కరూ మన మాతృభూమిని ప్రేమించాలని మన హక్కులను కాపాడుకుంటూ బాధ్యతలు నెరవేర్చాలని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, కొండపోచమ్మ దేవస్థానం డైరెక్టర్ గుండు లక్ష్మణ్, పద్మశాలి సంఘం అధ్యక్షులు రాజారాం, మాజీ అధ్యక్షులు దుర్గాప్రసాద్, గాడి పల్లి శ్రీనివాస్, ఆడెపు బాలచంద్రం, జిల్లా యువజన అధ్యక్షుడు గాడిపల్లి అనూప్, యువజన అధ్యక్షులు ప్రేమ్ కుమార్, బొలిబొత్తుల దేవదాస్, స్వర్గం చంద్రం, రాజేశం, సబ్బని నరేష్,రమేష్, గాడి పల్లి విజయ్, వర్ధన్ రాజు, చంద్రమౌళి, మల్లేశం, షేర్ల నర్సింలు, గాడిపల్లి ఎల్లం రాజు,బలరాం, తుమ్మ శ్రీనివాస్,ఉపేందర్, పెండెం వెంకటేశం, ఎడెల్లి మహేందర్, మధుసూదన్, ఎడెల్లి శ్రీనివాస్, దంతుల ప్రసాద్ రాచకొండ శ్రీనివాస్ మెరుగు శ్రీనివాస్, మంగళంపల్లి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## మంతూర్ గ్రామం ప్రైమరీ స్కూల్ 79 వ స్వాతంత్ర దినోత్సవాలు ఘనంగా నిర్వహించారు



**దుబ్బాక ఆగష్టు 15 మనవార్త ప్రతినిధి**
సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలం మంతూర్ గ్రామంలో ప్రైమరీ స్కూల్లో 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మువ్వన్నెల జెండా ఎగురవేసిన హెడ్మాస్టర్ భాస్కర్ ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు నృత్య ప్రవేశం చేసి స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా చిన్నారులు నృత్య ప్రదర్శన నిర్వహించారు అనంతరం స్వాతంత్ర దినోత్సవ విశిష్టతనుతెలిపారు ఈ సందర్భంగా హెడ్మాస్టర్ మాట్లాడుతూ స్వతంత్రానికి అక్షరాల 79 సంవత్సరాలు. స్వేచ్ఛను ప్రసాదించిన ప్రతి ఒక్క స్వాతంత్రసమరయోధుడు త్యాగం చిరస్మరణీయం అని అన్నారు ఎందరో స్వాతంత్ర సమరయోధుల త్యాగఫలం నేడు మనం జరుపుకుంటున్న స్వాతంత్ర దినోత్సవం అని అన్నారు వారు చేసిన త్యాగాలను గుర్తు చేసుకుంటూ ముందున్న భావితరాలకు జాతీయ సమైక్యతను చాటుతూ ఐక్యమత్యంతో ముందుకు సాగాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో ఉపాధ్యాయులు యాజమాన్యం సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు ఉపాధ్యాయ బృందం పాఠశాలకి సహకరించిన వారికి సన్మానం చేసి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రతి ఒక్కరు దేశభక్తిని కలిగి ఉండాలన్నారు:భారత జనతా పార్టీ మండల అధ్యక్షులు కోడె రమేష్



**గంభీరావుపేట. ఆగస్టు 15 మనవార్త ప్రతినిధి.** 79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నేడు గంభీరావుపేట భారత జనతా పార్టీ మండల అధ్యక్షులు కోడె రమేష్ ఆధ్వర్యంలో త్రివర్ణ పథకాన్ని ఎగరవేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎందరో మహానుభావులు వారి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకుని కులమతాలకు అతీతంగా స్వతంత్ర దినోత్సవము నేడు జరుపుకోవడం ఎంతో గొప్ప సుదినం అని ప్రజలందరికీ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ఒక్కరు దేశభక్తిని కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ మాజీ మండల అధ్యక్షులు గంట అశోక్ నాయకులు పత్తి స్వామి కల్వకుంట్ల కిషన్ రావు నాగరాజుగౌడ్ డాక్టర్ సత్యనారాయణ చంద్రం యాదవ్ దేవరాజు సర్వోత్తమ్ నర్సింలు శ్రీనివాస్ చారి పూర్ణచందర్ దేవరాజు మెట్టు నవీన్ నరేష్ సతీష్ మధు రోడ్డ రాజు నాయకులు పాల్గొన్నారు.

## కాలనీ సమస్యల పరిష్కారానికి పెద్ద పీట



**–కాలనీ అధ్యక్షుడు కట్ట ప్రభాకర్..**
**రామాయంపేట ఆగష్టు 15 (మన వార్త ప్రతినిధి నరేందర్)**
రామాయంపేట కెసిఆర్ కాలనీ డబుల్ బెడ్ రూమ్ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి ఎప్పుడు ఉంటుందని కేసీఆర్ కాలనీ సంఘం అధ్యక్షుడు కట్ట ప్రభాకర్ అన్నారు, శుక్రవారం 79 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా కమాన్ వద్ద కాలనీవాసుల సమక్షంలో జాతీయ జెండాను ఎగురవేసి మాట్లాడారు మన కాలనీ ఏర్పడి మూడు సంవత్సరాల కావస్తుంది కానీ అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా తన వంతు కృషి ఎప్పుడు ఉంటుందన్నారు కాలనీలో ఇప్పటికే నీటి సమస్య లేకుండా ఎప్పటికప్పుడు తీరుస్తున్నానన్నారు అంతే కాకుండా కాలనీలో రెండేళ్ల కాలంలో అంగన్వాడి రేషన్ డీలర్ కాలనీ నుండి రామయంపేట వరకు నిధులను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు ప్రస్తుతం కాలనీ సమస్యల కోసమే పోరాటం చేస్తారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కాలనీవాసులు ఎల్లా గౌడ్ గోంగల్ల వెంకన్న కారం కొండ చంద్రం రాములు వడ్ల రాములు శివశంకర్ మల్లేశం గౌడ్ చాంద్ పాషా ఇమ్రాన్ బాబు చాకలి స్వామి తదితరులకు.

## అనంతారం పాఠశాలలో హంసనీతి శతకం పుస్తకాలు అందజేత



**–రచయిత గుర్రం అంజయ్య..**
**ఇల్లంతకుంట, ఆగష్టు 15 (మన వార్త ప్రతినిధి):**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని అనంతారం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 79వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు హంసనీతి శతకం పుస్తకాలను బహూకరించారు. తాడూరు గ్రామానికి చెందిన తెలుగు పండితుడు,హంసనీతి శతక కర్త గుర్రం అంజయ్య అందించిన ఈ పుస్తకాలను ఆయన అన్నయ్య ఉత్కం చంద్రమౌళి గౌడ్ ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయురాలు జమున,తెలుగు పండితులు శ్రీదేవి మేడం విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ,హంసనీతి శతకంలో కవి సమాజనీతిని చక్కగా వివరించారని,ఇది విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. పుస్తకాన్ని రచించిన అంజయ్యను అభినందించారు. అనంతరం తెలుగు పండితులు శ్రీదేవి మేడం శతకాన్ని సమీక్షిస్తూ,ఇందలి అలంకారాలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు చల్ల నారాయణ,గ్రామ పంచాయతీ కార్యదర్శి విజయలక్ష్మి,ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ,ప్రవీణ్ కుమార్ సార్,కవిత మేడం,నరసయ్య సార్,రమాదేవి మేడం,కుద్దూస్ సార్,లావణ్య మేడం,పద్మా మేడం,విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పదేళ్లు నిర్లక్ష్యం ఘనత బ్రిడ్జికి దక్కుతుంది



**– నత్తనడకన బ్రిడ్జి నిర్మాణం–నరకయాతన ప్రజలు...**
**– ప్రమాదకరంగా పాత బ్రిడ్జి...**
**– సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జబ్బార్...**
**దేవరకద్ర,ఆగస్టు15(మన వార్త ప్రతినిధి)**
తెలంగాణ రాష్ట్రంలో 10 ఏళ్ల పాటు ఒక వంతెన నిర్మాణం జరుగుతోందంటే ఆ ఘనత ఒక దేవరకద్ర నియోజకవర్గంలో మదనాపురం మండలానికి మాత్రమే దక్కుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జబ్బార్ విమర్శలు చేశారు. వనపర్తి జిల్లా మదనాపురం మండలం కేంద్రంలోని ఊక చెట్టు వాగు భారీ వర్షాలకు ఉప్పొంగడంతో బ్రిడ్జి దగ్గరికి మండలం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగు రోజులుగా రాకపోకలకు ఇబ్బందులతో పడుతున్న పల్లెల ప్రజలు బ్రిడ్జి నిర్మాణం పనులు పూర్తిగా కాకపోవడంతో ప్రజల కల సాకారమవుతుందన్న ఆశ పాలకుల తీరుతో పదేళ్లుగా అడియాశగానే మిగులుతున్నాయని కోరారు. రాకపోకలు పూర్తిగా బంధువడంతో మండలం ప్రజలు మరియు ఆత్మకూరు,మక్తల్, మరికల్,రాయిచూర్,కర్ణాటక, మహబూబ్నగర్,దేవరకద్ర, వనపర్తి జిల్లా కేంద్రానికి ఈ దారి రాకపోకలు ప్రయాణికులు, వ్యాపారస్తులు పూర్తిగా నష్టపోతున్నారని విమర్శించారు. సంబంధిత శాఖ అధికారులతో ఫోన్ లో మాట్లాడడంతో బ్రిడ్జి నిర్మాణానికి పూర్తి అవడానికి 5 కోట్లన్నర ఖర్చు అవుతాయని కోరారు. ప్రస్తుతం మరమ్మతులకు 2 కోట్ల 50 లక్షలు అవుతాయని,ప్రభుత్వానికి ఎస్టిమేషన్ ప్రతిపాదనలు పంపించామని సంబంధిత శాఖ అధికారులు తెలిపారు. కానీ ప్రభుత్వం డబ్బులు లేవని దాటవేయడం విడ్డూరమని,భారీ వర్షాలు కురుస్తుండటం ఒకవైపు సరళ సాగర్ ప్రాజెక్ట్ మరోవైపు శంకర సముద్రం ప్రాజెక్ట్ నుంచి భారీగా వరద రావడంతో సరళ సాగర్ ప్రాజెక్ట్ ఆటోమెటిక్ సైఫన్ సిస్టం ఓపెన్ కావడం అదేవిధంగా శంకర్ సముద్రం గేట్లు ఎత్తడంతో వరద ఉధృతి తీవ్రం కావడం వాహనాలకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయని ఆరోపించారు. ప్రభుత్వాలు మారిన పాలకులు పట్టించుకోకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని,ఈ సమస్యపై స్పందించి త్వరితగతిన పూర్తి చేయాలని లేదంటే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా ఆందోళన కార్యక్రమం చేస్తామని ప్రభుత్వాని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వెంకట్ రాములు,మండల నాయకులు వెంకటేష్,మణివర్ధన్,చిరంజీవి, మొగిలి తదితరులు పాల్గొన్నారు.

# ఖాజాపూర్ లో జాతీయ జెండాకు అవమానం



**చిన్న శంకరంపేటఅగష్టు 15 (వార్త ప్రతినిధి నరేందర్)**
చిన్న శంకరంపేట మండలం ఖాజాపూర్ గ్రామంలోని కేంద్ర ప్రాథమిక ఉన్నత పాఠశాలలో జాతీయ జెండాకు అవమానం జరిగింది. ఉదయం 10 గంటలకు పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు యాదగిరి జాతీయ పతాకావిష్కరణ చేస్తున్న సమయంలో జెండా పైకి వెళ్ళిన తర్వాత ఒక్కసారిగా జెండా కింద పడిపోయింది, పక్కనే ఉన్న తోటి ఉపాధ్యాయ బృందం హుటాహుటిన జెండా పైపు కిందికి దించి మళ్లీ సరిచేసి పతాకావిష్కరణ చేశారు, జాతీయ జెండా ఆవిష్కరణలో ఎందుకు ఇంత నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రధానోపాధ్యాయునిపై ప్రజలు, గ్రామస్తులు, యువకులు, ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఆదర్శ లో డిఎస్పీ సైదా నాయక్




**జహీరాబాద్, ఆగష్టు 15 (మన వార్త):** జహీరాబాద్ పట్టణం ఆదర్శ విద్యాలయ హై స్కూల్ లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జహీరాబాద్ డిఎస్పీ సైదా నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జాతీయ జండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం అందరూ ఒకరి కొకరు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాలలో విద్యార్థులు మార్చ్ ఫాస్ట్ తో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పద్మావతి రావు, పాఠశాల కమిటి సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లి తండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**ఇల్లంతకుంట ఆగస్టు 15 (మన వార్త ప్రతినిధి):** ఇల్లంతకుంట మండల కేంద్రంలో టీయూడబ్ల్యూజే ఐజేయు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ కార్యాలయం ముందు టీయూడబ్ల్యూజే ఐజేయు మండల అధ్యక్షుడు మారుపాక అనిల్ కుమార్ మువ్వన్నెల జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు,సీనియర్ పాత్రికేయులు,మాజీ ప్రజా ప్రతినిధులు,కుల సంఘాల నాయకులు,యువకులు,తదితరులు పాల్గొన్నారు.

## చేగువేరా యూత్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




**-యూత్ ప్రధాన కార్యదర్శి బొచ్చు కళ్యాణ్..**
**ఆగస్టు 15బీ హన్మకొండ జిల్లాబీపరకాల పట్టణంబీ(మన వార్త ప్రతినిధి రమేష్)**
79వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా పరకాల పట్టణం లోని రెండవ వార్డులో జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. చేగువేరా యూత్ ప్రధాన కార్యదర్శి బొచ్చు కళ్యాణ్ మాట్లాడుతూ యువత ప్రజలకు ఆదర్శంగా ఉండాలని మహిళలకు ఈ దేశంలో ఈ రాష్ట్రంలో రక్షణ కల్పించాలని అన్నారు. యువత డ్రగ్స్ కు బానిస కాకుండా మంచి మార్గంలో నడవాలన్నారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు బొచ్చు అనిల్, యూత్ నాయకులు కిషోర్, అనిల్, సతీష్, విక్రమ్, సునీల్, కిరణ్, లోకనాథ్,కళ్యాణ్,తేజ,తరుణ్,సాగర్,ఈశ్వర్, సోను, శివ, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# శేరిపల్లి బురుజుపై జాతీయ జెండా రెపరెపలు...



**నార్సింగి ఆగష్టు 15 (మన వార్త ప్రతినిధి నరేందర్)**
స్వతంత్ర్య దినోత్సవం సందర్భంగా నార్సింగి మండలం శేరిపల్లిలోని చారిత్రాత్మక బురుజుపై జాతీయ జెండా రెపరెపలాడింది. ప్రతి ఏటా బురుజుపై జాతీయ జెండాను గతంలో పోలీస్ పటేల్గా పనిచేసిన చంద్రయ్య కుటుంబ సభ్యులు ఇక్కడ జాతీయ జెండాను ఆవిష్కరిస్తారు. బురుజుపై ఆవిష్కరించిన జాతీయ జెండా ఏడాది పొడువునా ఇక్కడ రెపరెపలాడుతుంది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చెప్యాల మల్లేశం,కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు జంగర్ల గోవర్ధన్, నాయకులు చంద్రం గౌడ్, బండారు రమేష్, గొండస్వామి, భరత్, శ్రీనివాస్, రామస్వామి గౌడ్, నాగరాజ్, వెంకటేశం, రమేష్ పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలకు ప్రశంస పత్రాన్ని అందుకున్న డిప్యూటీ తాహసిల్దార్



**నిజాంపేట ఆగష్టు 15 (వార్త ప్రతినిధి నరేందర్)**
79 వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ నిజాంపేట డిప్యూటీ తాహసిల్దార్ రమ్య శ్రీ ఉత్తమ సేవలందించినందుకు గాను ఇంచార్జ్ మంత్రి వివేక్ వెంకటస్వామి, స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. విధి నిర్వహణలో ప్రజలకు ఉత్తమ సేవలో అందించిన డిప్యూటీ తాహసిల్దార్ ప్రశంస పత్రాన్ని అందుకున్నా రమ్యశ్రీ ని పలువురు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఘనంగా వెంకటేశ్వర స్వామి దేవాలయ వార్షికోత్సవ వేడుకలు



**నార్సింగి ఆగష్టు 15 (మన వార్త ప్రతినిధి నరేందర్)**
నార్సింగి మండల కేంద్రంలో శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ 13 వ వార్షికోత్సవ పూజలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. వార్షికోత్సవాలలో భాగంగా మండపంలో ఉదయం నుండి వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు, స్వామి వారికి హోమం, ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. భక్తుల భజనలతో ఆలయ ప్రాంగణమంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసినటువంటి అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో ప్రజలు పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

# ఏబీవీపీ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**రామాయంపేట ఆగష్టు 15 (మన వార్త ప్రతినిధి నరేందర్)**
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రామయంపేట శాఖ ఆధ్వర్యంలో స్థానిక శివాజీ విగ్రహం వద్ద 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు, ఈ సందర్భంగా రాష్ట్ర నాయకుడు బండారి ప్రశాంత్మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు పూర్తి చేసుకుందని స్వాతంత్రం కోసం అనేకమంది వీరుల ప్రాణాలకు పణంగా పెట్టి పోరాడిన కారణంగా ఈరోజు మనము స్వేచ్ఛా వాయువుల్ని పిలుస్తున్నామని, వచ్చినటువంటి స్వాతంత్రాన్ని ప్రపంచంలోనే భారతదేశాన్ని గురువు స్థానంలో ఉంచే విధంగా దేశ ప్రజలు పాటుపడాలని విద్యార్థి పరిషత్ విన్నవించుకుంటుందన్నారు ,ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా ఉన్నటువంటి ప్రతి పౌరులు కూడా బాధ్యతాయుతంగ నడుచుకోవాలని ఏబీవీపీ సమాజానికి విన్నవించుకుంటుంద అలాగే దేశంలో ఉన్నటువంటి పౌరులు అందరూ కూడా దేశ హితం కోసం ,దేశం భద్రత కోసం ఎల్లప్పుడూ ముందుండాలని పిలుపునిస్తుంది" అన్నారు. ఈ కార్యక్రమంలో నగర సంయుక్త కార్యదర్శి అర్జున్.ఆదర్శ్ ఎస్ ఎఫ్ డి కన్వీనర్ అయోధ్య .భరత్ సింగ్,దేవదాస్ స్పందన జయంతివిద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మ్యూజికల్ అంప్లిఫ్లేర్ అందజేత



**- తెలంగాణ ఉద్యమకారులు ముదిరాజ్ టిజి మహేష్**
**దేవరకద్ర,ఆగస్టు15(మన వార్త ప్రతినిధి)**
వనపర్తి జిల్లా కొత్తకోట మండలం పాలెం గ్రామంలో 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులు టీజీ మహేష్ ముదిరాజ్ ప్రాథమిక పాఠశాలలో పాలెం యువకుల కోరిక మేరకు పాఠశాలలోని చదువుతున్న విద్యార్థులకు ఉపయోగపడే విధంగా మ్యూజికల్ అంప్లిఫ్లేర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు విద్యార్థులు యువకుల సమక్షంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ది రవి, నరసింహ,గగన్ దీప్,జే.వెంకటేష్, బాలకృష్ణ,వెంకటస్వామి,నాగన్న, వెంకటయ్య,కానాపురం,సత్యం,అంజయ్య,వెంకటయ్య,శ్రీను సుధాకర్,దస్తగిరి,శేఖర్,సురేష్, ప్రవీణ్, డీజే.మూర్తి,హరి దాసు, సాయి రామ్,రాంబాబు,అనిల్, రాంభూపాల్, జయవర్మ తదితరులు పాల్గొన్నారు.

# పది విద్యార్థులకు వెండి మెడల్స్ బహుకరణ...



**నిజాంపేట ఆగష్టు 15 (మన వార్త ప్రతినిధి నరేందర్)**
79 వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని రాంపూర్ ఉన్నత పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులందరికీ రాంపూర్ తాజా మాజీ సర్పంచ్ జెల్ల లక్ష్మణ్ గౌడ్ రజిత ఆధ్వర్యంలో వెండి మెడల్స్ అందచేశారు, ఈ సందర్భంగా తాజా మాజీ సర్పంచ్ జెల్ల లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులను చదువులో ప్రోత్సహించే ఉద్దేశంతో వెండి బహుమతుల ప్రధానోత్సవం చేయడం జరిగిందని భవిష్యత్తులో మంచి ప్రతిభ చూపిన విద్యార్థులకు ఇదేవిధంగా బహుమతుల ప్రధానోత్సవం చేస్తాను అని తెలియజేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ గౌడ్ ను ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మారెడ్డి, ఉపాధ్యాయ బృందం ఈశ్వరయ్య, అర్జున్, నరేష్, చంద్రకాంత్, కుమారస్వామి ప్రాథమిక పాఠశాల హెచ్ఎం పరశురాములు గ్రామస్తులు శంకర్, పరుశరాములు, సతీష్, వెంకటస్వామి, కిష్టా గౌడ్, ధర్మరాజు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలకు అవార్డు అందుకున్న అసిస్టెంట్ లైన్మెన్ బాలయ్య...



**నిజాంపేట ఆగష్టు 15 (మన వార్త ప్రతినిధి నరేందర్)**
నిజాంపేట మండల సెక్షన్ చల్మెడ గ్రామ అసిస్టెంట్ లైన్మెన్ బాలయ్య,కు ఉత్తమ సేవలందించినందుకు 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మెదక్ సర్కిల్ విద్యుత్ ఎస్సీ నారాయణ నాయక్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. విద్యుత్ విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించి ప్రశంస పత్రాన్ని అందుకున్న బాలయ్యను తోటి ఉద్యోగులు స్నేహితులు అభినందించారు.

# విశిష్ట సేవలకు ప్రశంస...



**-జిల్లా ఉత్తమ హెల్త్ఎడ్యుకేటర్ గా......**
**-అడిదెల మోహన్ రెడ్డి....**
**జమ్మికుంట, ఆగస్టు 15( మన వార్త ప్రతినిధి):**
ఉత్తమ హెల్త్ ఎడ్యుకేటర్ గా అడిదెల మోహన్ రెడ్డి ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.
కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలోని వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్ ఎడ్యుకేటర్ గా విధులు నిర్వహిస్తున్న అడిదెల మోహన్ రెడ్డి 79 వ స్వాతంత్ర్య దినోత్సవవేడుకల సందర్భంగా కరీంనగర్ జిల్లా వైద్యఆరోగ్య శాఖాధి కారి డాక్టర్ వెంకటరమణ చేతుల మీదుగా జిల్లా ఉత్తమ హెల్త్ ఎడ్యుకేటర్ గా అవార్డు ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి సమయపాలన, మంచి క్రమశిక్షణ తో అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పై జమ్మికుంట మండల గ్రామీణ మరియు పట్టణ ప్రజలకు మరియు పాఠశాలల, కళాశాలల విద్యార్థులకు అవగహన కల్పిస్తూ,వారు చైతన్య వంతులు కావడానికి అందించిన విశిష్ట సేవలను గుర్తించిన జిల్లా అధికారులు ఉత్తమ జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్ అవార్డు ప్రశంసా పత్రం ను ప్రధానం అందజేశారు. హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి హన్మకొండ జిల్లా శాయంపేట మండలంలోని కొప్పుల గ్రామ నివాసి. గత 35 సంవత్సరాలుగా వైద్య ఆరోగ్య శాఖలో మల్టీ జోన్ వన్ లో వరంగల్, ఖమ్మం, కరీంనగర్ జిల్లాలలో వివిధ హోదాలలో డ్యూటీ పరంగా భాద్యతయుతంగా పనిచేసి ఉన్నతాధికారుల మన్నలలను పొంది ఉత్తమ అవార్డులను అందుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ అవార్డు రావడం పట్ల డిప్యూటీ డి యం అండ్ హెచ్ ఓ డాక్టర్ చందు, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సన జావేరియా, వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, వైద్య సిబ్బంది మోహన్ రెడ్డినిహాొఅభినందించినారు.

# కోట్ల మంది త్యాగాలతో స్వాతంత్ర్యం ప్రతి ఇంటిపై మువ్వన్నెల జెండా

మొదటి పేజీ తరువాత...

మన సైన్యానికి పూర్తి స్వేచ్ఛనిచ్చాం.. పాక్‌లోకి చొచ్చుకెళ్లి మరీ మన జవాన్లు ముష్కరులను మట్టుబెట్టారని, మన సైన్యం ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసిందని ప్రశంసించారు. ఉగ్రవాదులను, వారికి మద్దతిచ్చేవారిని తాము వేర్వేరుగా చూడటంలేదని ఘాటుగా స్పందించారు. అణుబాంబు బెదిరింపులను సహించేదిలేదని, ఎన్నో ఏళ్లుగా అణుబాంబుల పేరిట బ్లాక్‌మెయిల్ చేస్తున్నారని, ఇకపై ఎవరి బ్లాక్‌మెయిల్ నడవదని బ్లాక్‌మెయిల్‌కు పాల్పడితే ధీటుగా జవాబిస్తామని హెచ్చరించారు. శత్రుమూకలను ఎప్పుడు ఎలా మట్టుబెట్టాలో సైన్యం నిర్ణయిస్తుందని, లక్ష్యాన్ని చేరే సమయాన్ని కూడా సైన్యమే నిర్దేశిస్తోందని మోడీ వివరించారు. మళ్లీ చెబుతున్నా నీరు, రక్తం కలిసి ప్రవహించే ప్రసక్తే లేదని, సింధూ జలాల ఒప్పందంపై మరో మాట లేదని, సింధూ జలాలను భారత భూభాగానికి మళ్లించాలన్న ఆలోచనలో మార్పు లేదని పిఎం స్పష్టం చేశారు. నీటి కొరత ఉన్న ప్రాంతాలకు సింధూ జలాలు తరలిస్తామని, సింధు జలాలపై సంపూర్ణాధికారం భారత్‌ది అని, భారత్ రైతులదని, సింధూ జలాల ఒప్పందం పునరుద్ధరణ ఇక ఎప్పటికీ జరగదన్నారు. 'ఆత్మనిర్భర్ భారత్ ఫలితాలు ఇప్పుడు కనిపిస్తున్నాయి, ఇది టెక్నాలజీ శతాబ్దం, సెమీకండక్టర్ ప్రాజెక్టులు ముందుకు తీసుకెళ్తున్నాం, ఇప్పటికే 4 ఇండస్ట్రీలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చాం, సౌర విద్యుత్ సామర్థ్యాన్ని మూడు రెట్లు పెంచాం, జల విద్యుత్ ప్రాజెక్టులు పెంచాం, అణువిద్యుత్‌లో ప్రైవేట్ సెక్టార్‌ను ఆహ్వానించాం, సముంద్రంలో చమురు వెలికితీతకు యత్నిస్తున్నాం, అంతరిక్ష రంగంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చాం, అంతరిక్ష రంగంలో 300కు పైగా స్టార్టప్‌లు వచ్చాయి, ప్రపంచానికి ఫార్మా క్యాపిటల్‌గా భారత్‌కు పేరు ఉంది, వ్యాక్సిన్ల తయారీలో సత్తా చాటుతున్నాం' అని ప్రధాని మోడీ తెలియజేశారు.

## ఘనంగా 200 మీటర్ల జాతీయ జెండా ర్యాలీ



**దేవరకద్ర,ఆగస్టు 15(మన వార్త ప్రతినిధి)** వనపర్తి జిల్లా కొత్తకోట మండలం కనిమేట్ గ్రామంలో 79 వ ఇండిపెండెన్స్ డే సందర్భంగా ఉమ్మడి జిల్లాలోనే అతిపెద్ద జాతీయ జెండా 200మీటర్ల ర్యాలీ నిర్వహించారు. విద్యార్థుల్లో,యువకుల్లో ప్రజలలో దేశభక్తిని పెంపొందించాలని సంకల్పంతో తెలంగాణ ఉద్యమకారులు,సామాజిక కార్యకర్త టీజీ మహేష్ ముదిరాజ్ 2020లో కుట్టించి అందజేశారు.ప్రతి సంవత్సరం పట్టణాల్లో నిర్వహిస్తున్న ఈ ర్యాలీనీ గ్రామ పంచాయతీ యువకుల కోరిక మేరకు ఈ సంవత్సరం కనిమెట్ట గ్రామంలోనీ ప్రతి విద్యార్థి ఈ కార్యక్రమంలో పాల్గొనాలని తెలిపారు.దీనిలో భాగంగా గ్రామంలోని యువకులు,పెద్దలు,విద్యార్థులు,నాయకులు,కులాలకు,మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు హాజరై తమ బాధ్యతగా దేశభక్తిని చాటుతూ ఈ ర్యాలీని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ గాదం రాణి పరమేష్, మాజీ వార్డు సభ్యులు,బాబు, సురేష్, పరశురాం, యువకులు భరత్, మణికుమార్, హరినాథ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ గారు, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు గ్రామస్తులు జెండా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం..



**జమ్మికుంట, ఆగస్టు 15( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట పట్టణంలో హుజరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు పుట్టినరోజు సందర్భంగా జమ్మికుంట మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ నిర్వహణలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి సౌజన్యంతో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.పార్టి నాయకులు,అభిమానులు రక్తదానం చేశారు.ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ మాట్లాడుతూబీ వొడితల ప్రణవ్ బాబు హుజూరాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నటువంటి ప్రజారంజక పథకాలను హుజురాబాద్ ప్రజలకు అందిస్తున్నటువంటి ప్రణవ్ బాబు జన్మదినం ఒక వేడుకగా మాత్రమే కాకుండా, ఈ సమాజానికి ఉపయోగపడే విధంగా ఒక మహత్తర రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించినందుకు యువజన కాంగ్రెస్ సైనికులుగా గర్వపడుతున్నామని అన్నారు.ప్రాణాన్ని మించింది ఇంకొకటి లేదు. ప్రాణాన్ని రక్షించేది రక్తదానం అలాంటి ఈ పుణ్యకార్యంలో యువజన కాంగ్రెస్ సైనికులు అందరూ తమ విలువైన సమయం, శక్తి రక్తదానం చేసి మరొక ప్రాణాన్ని రక్షించే గొప్ప సేవ చేయడం జరిగిందన్నారు. ఈ రోజు మనం రక్తదానం చేస్తున్నామంటే, రేపు అనాథలకో లేదా ఆకస్మాత్తుగా ప్రమాదానికి గురైన వారికో, ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న వారికో కొత్త జీవితాన్ని అందించడంలో ఈ రక్తదానం గొప్ప సంజీవని అని చెప్పారు. ఇదే మానవత పథంలో యువత అంతా కూడా ఏకమై సమాజసేవలో పాలుపంచుకోవాలని కోరుకుంటూ వొడితల ప్రణవ్ బాబు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలకు నిత్యం సేవ చేసేందుకు ఆ భగవంతుని కృప ఉండాలని, రాబోయే రోజుల్లో గొప్ప గొప్ప పదవులు అధిరోహించి, హుజురాబాద్ నియోజకవర్గ ప్రజల మన్నలను మరింత గొప్పగా పొందాలని ఆకాంక్షించారు.రక్తదాన శిబిరాన్ని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు సందర్శించి రక్తదానం చేసిన రక్త దాతలు అందరికీ ప్రత్యేక అభినందనలు మరియు కృతజ్ఞతలు తెలిపి, యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల కమిటీకి ప్రత్యేక అభినందనలు తెలిపారు.అలాగే, మానవత్వ ధోరణితో ఇంత గొప్ప కార్యక్రమాన్ని విజయవంతం చేసినటువంటి యువజన కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు రెడ్ క్రాస్ సొసైటీ వారికి వైద్య సిబ్బందికి, రక్తదాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు...



**ఇల్లంతకుంట,ఆగస్టు 15 (మన వార్త ప్రతినిధి):** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఇల్లంతకుంట శాఖ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదుట 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది.జిల్లా నాయకుడు మంద వంశీకృష్ణ మాట్లాడుతూ,స్వాతంత్ర్యం వచ్చి 79 సంవత్సరాలు పూర్తయ్యాయి.అనేకమంది వీరులు ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన త్యాగఫలంగా మనం ఈ రోజు స్వేచ్ఛగా జీవిస్తున్నాం.ప్రపంచంలో భారత్‌ను గురువు స్థానంలో నిలవడం కోసం ప్రతి పౌరుడు కృషి చేయాలి అన్నారు.అలాగే,దేశవ్యాప్తంగా ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా నడుచుకుని,దేశ హితం మరియు భద్రత కోసం ఎల్లప్పుడూ ముందుండాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో విష్ణు వర్ధన్,ప్రవీణ్,అనిల్,ఆదిత్య,సాయి చరణ్,సౌమ్య, అనుష,రాజ్ కుమార్,అక్షయ్,సూర్య, కిరణ్‌తో పాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## మదూర్ సొసైటీలో యూరియా కోసం బారులు తీరిన రైతులు...



**చిన్నశంకరంపేట, ఆగష్టు 15(మన వార్త ప్రతినిధి నరేందర్)** మెదక్ జిల్లా చిన్నశంకరంపేట మండలంలోని మదూర్ సొసైటీలో యూరియా కోసం శుక్రవారం రైతులు బారులు తీరారు. సహకార సంఘానికి యూరియా బస్తాలు వచ్చాయన్న సమాచారంతో రైతులు అక్కడికి చేరుకున్నారు. సొసైటీ పరిధిలోని టీ మాదాపూర్, మిర్జాపల్లి,శాలిపేట, చెన్నై పల్లి, వెంకట్రావుపల్లి, గజగట్లపల్లి, ఖాజాపూర్ గ్రామాలకు చెందిన రైతులు యూరియా బస్తాల కోసం రాగా ఒక్కొక్కరికి ఒకటి చొప్పున యూరియా బస్తాలు మాత్రమే అందించారు. యూరియా కోసం అధిక సంఖ్యలో రైతులు గంటల తరబడి వరుసలో నిలిచారు. వరుసలో నిలబడిన కొందరికి ఎరువు బస్తాలు లభించకపోవడంతో రైతులు నిరాశతో వెనక్కి తిరిగి వెళ్ళిపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతులకు సరిపడా ఎరువులను అందుబాటులో ఉంచాలని రైతులు కోరుతున్నారు.

## జాతీయ జెండా ఎగురవేసిన సింగిల్ విండో డైరెక్టర్



**శంకరపట్నం:ఆగస్టు15(మనవార్త ప్రతినిధి)** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం మొలంగూర్ క్యాష్ కౌంటర్ ముందు జాతీయ జెండాను శుక్రవారం మెట్పల్లి సింగిల్ విండో డైరెక్టర్ గాజుల లీలమ్మ ఆవిష్కరించారు. జాతీయ జెండా ఆవిష్కరణ మొలంగూర్ గ్రామానికి చెందిన ఓ దళిత మహిళ డైరెక్టర్ కు దక్కడం అరుదైన గౌరవం అని స్థానికులు చర్చించుకున్నారు. జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దండు సాయిలు,నాయకులు రాయిని రమేష్,మరాటి రాజవీరు, రేండ్ల సాంబశివ,రాయిని బుచ్చయ్య,పొద్దుటూరి మల్లారెడ్డి,అన్నాడి తిరుపతిరెడ్డి,నరహరి చంద్రారెడ్డి తదితరులు ఉన్నారు.

## టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు..



**జమ్మికుంట, ఆగస్టు 15( మన వార్త ప్రతినిధి):** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలోని కార్యాలయం నందు 79 వ స్వతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు,సౌడమల్ల యోహాన్, యేబూసి సంపత్ లు మాట్లాడుతూ బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా భారతీయ పౌరులందరూ ఏకమై, ఎందరో ప్రాణాలు త్యాగం చేయడం వల్లనే భారతదేశానికి స్వతంత్రం వచ్చిందని, స్వతంత్ర సమరయోధుల ప్రాణ త్యాగాల ఫలితమే మన భారతదేశానికి స్వేచ్ఛ వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు భూపతి సంతోష్, జిల్లా నాయకులు భానుచందర్, ఎండి ఖాజా ఖాన్, దొడ్డే రాజేంద్రప్రసాద్, నియోజకవర్గ కమిటీ కోశాధికారి. దయ్యాల సుధాకర్, వల్పిరెడ్డి శ్రీనివాస్, తోడేటి. ఎల్ల స్వామి, కొలుగురి నరేష్, కొండ విజయకుమార్, అంబాల రాజు, అంబాల శ్రీరామ్, రచ్చ రవి కృష్ణ, నాగపురి రాజు, పెద్ది సంతోష్, అంబటి. శ్రీకాంత్, నవీన్, ప్రముఖ వ్యాపారవేత్త అయితే మోహన్, జర్నలిస్టులు పాల్గొన్నారు.

## జిల్లా కోర్టులో రెప రెప లాడుతున్న మువ్వన్నెల జెండా



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 15 (మన వార్త ప్రతినిధి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు ప్రాంగణంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ 79 వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని మువ్వన్నెల జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు ఎస్ సరిత కె.కిరణ్ కుమార్, కే. కవిత, కే సాయి శ్రీ , స్పెషల్ జ్యుడిషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెండు రాజమల్లు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ ఉపాధ్యక్షుడు జనపరెడ్డి గోపికృష్ణ, ప్రధాన కార్యదర్శి బాగ%శీ% మాధవరావు, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రెటరీ ఉప్పు అరుణ్, చిన్నికృష్ణ, కాసాని రమేష్, మాలోత్ ప్రసాద్ ,మహిళా రిప్రజెంటేటివ్ ఆడపాల పార్వతి సీనియర్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.వి.డి. లక్ష్మి ,స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెలగల నాగిరెడ్డి, ఏపీపీవోలు నాగలక్ష్మి, ఎన్ . లావణ్య, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కె. కిరణ్ ,న్యాయశాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రామిశెట్టి రమేష్, కోర్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. చెస్సు ,క్రికెట్, షటిల్ ,కుర్చీలాట ,త్రాడు లాగుడు న్యాయమూర్తులచే బహుమతి ప్రధానం , ఫోటో సెషన్ నిర్వహించారు.

## చదువుతోనే సమాజంలో గుర్తింపుమాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్...

**కల్వకుర్తి. ఆగస్టు 15 మనవార్త ప్రతినిధి....**

**-చదువులో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినిలకు నగదు ప్రోత్సాహకం...**

విద్యార్థినిలు చదువులో నిర్దిష్ట లక్ష్యాన్ని ఎంచుకొని అధిరోహించినప్పుడే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని కల్వకుర్తి పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ అన్నారు.79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా శుక్రవారం పట్టణంలోని మైనార్టీ గురుకుల బాలికల జూనియర్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో కల్వకుర్తి పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ వార్షిక ఫలితాలలో ఉత్తీర్ణత సాధించిన బైపిసి టాపర్స్ సమీరా,యాసమీన్, రాణి, భవ్య,ఎంపీసీ టాపర్స్ హరిణి, సమ్రీన్ మాసూమ్, యాసమీన్ బేగం,ద్వితీయ సంవత్సరం బైపిసి టాపర్స్ ముస్కాన్ ఖాతున్,అక్షయ, అయేషా సిద్ధికా,రెహానా బేగం, ఎంపీసీ టాపర్స్ సమ్రీన్, హన్సిక, ముస్కాన్ లకు శాలువాలతో సన్మానించి కాంగ్రెస్ పార్టీ పట్టణ మైనార్టీ నాయకుడు మొహమ్మద్ సోఫి సమకూర్చిన నగదు ప్రోత్సాహకాలను అందజేశారు.అనంతరం మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు కళాశాల స్థాయి నుంచే నిర్థిష్ట లక్ష్యాన్ని ఎంచుకోని లక్ష్యాన్ని అధిరోహించిన్నప్పడే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందిస్తూ, అనుభవజ్ఞులైనఅధ్యాపకులచే గురుకులాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కల్పిస్తున్న మౌళిక వసతులను విద్యార్థినులు సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ చంద్రకళ,అధ్యాపక సిబ్బందితో పాటు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ మసూద్, మాజీ కౌన్సిలర్లు షేక్ ఏజాస్, బాలునాయక్,చిత్తారి శీను, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాండురంగారెడ్డి,పుస్తకాల రాహుల్,సంతుయాదవ్, ఆరిఫ్,జిలాని,పడకంటి వెంకటేష్,దున్న సురేష్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మ ప్రొడక్షన్స్‌కు 'మిరాయ్' హిందీ రైట్స్




హనుమాన్ సంచలన విజయంతో దేశవ్యాప్తంగా క్రేజ్ సంపాదించుకున్న సూపర్ హీరో తేజ సజ్జా, ఇప్పుడు కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తున్న 'మిరాయ్' లో సూపర్ యోధగా అలరించనున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇక బాలీవుడ్ లీడింగ్ ఫిల్మ్ మేకర్ కరణ్ జోహార్ 'మిరాయ్' లోకి వచ్చారు. తన ప్రతిష్టాత్మక బ్యానర్ ధర్మ ప్రొడక్షన్స్, మిరాయ్ హిందీ థియేట్రికల్ డిస్ట్రిబ్యూషన్ రైట్స్ సొంతం చేసుకుంది. తేజ సజ్జ సరసన రితికా నాయక్ కథానాయికగా నటిస్తోంది. మిరాయ్‌లో మనోజ్ మంచు విలన్‌గా, శ్రియ శరణ్, జయరామ్, జగపతి బాబు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని మిరాయ్ దర్శకత్వం వహి ంచడమే కాకుండా, సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. మిరాయ్ 2డి , 3డి ఫార్మాట్‌లలో ఎనిమిది భాషల్లో సెప్టెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

# దీని కోసమేగా ఫ్యాన్స్ ఎదురుచూపులు..!



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కొంత కాలం క్రితం గేమ్ చెంజర్ అనే సినిమాతో ప్రేక్షకులను పలకరించాడు. మంచి అంచనాల నడుమ విడుదల అయిన ఈ సినిమా ప్రేక్షకులను అలరించడంలో విఫలం అయింది. చరణ్ ప్రస్తుతం ఉప్పెన మూవీ దర్శకుడు అయినటువంటి బుచ్చిబాబు సనా దర్శకత్వంలో రూపొందుతున్న పెద్ది అనే సినిమాలో హీరో గా నటిస్తున్నాడు. జాన్వీ కపూర్ ఈ సినిమాలో హీరోయిన్గా నటిస్తూ ఉండగా ... జగపతి బాబు , శివరాజ్ కుమార్ , దివ్యాందు ఈ మూవీ లో కీలకమైన పాత్రలలో కనిపించబోతున్నారు. ఏ ఆర్ రెహమాన్ ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నాడు. ఈ మూవీ ని వచ్చే సంవత్సరం మార్చి 26 వ తేదీన విడుదల చేయనున్నట్లు మేకర్స్ ఇప్పటికే అధికారికంగా ప్రకటించారు. ఈ సినిమా తర్వాత చరణ్ , సుకుమార్ దర్శకత్వంలో మూవీ చేయనున్నాడు. ఇప్పటికే అందుకు సంబంధించిన అధికారిక ప్రకటన కూడా వెలువడింది. కొన్ని సంవత్సరాల క్రితం చరణ్ , సుకుమార్ కాంబోలో రంగస్థలం అనే సినిమా వచ్చింది. ఈ సినిమా ఆ సమయంలో అదిరిపోయే రేంజ్ బ్లాక్ బస్టర్ విజయాన్ని సొంతం చేసుకుంది. రంగస్థలం లాంటి బ్లాక్ బాస్టర్ తర్వాత ఈ కాంబోలో మూవీ రాబోతుంది అనే వార్త బయటకు రావడంతోనే ఈ కాంబో మూవీ పై ప్రేక్షకులు అంచనాలు తారా స్థాయికి చెరిగిపోయాయి. తాజాగా చరణ్ , సుకుమార్ కాంబో మూవీ కి సంబంధించిన క్రేజీ న్యూస్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. అసలు విషయం లోకి వెళితే ... సుకుమార్ , చరణ్ తో రంగస్థలం మూవీ కి సీక్వెల్ ని రూపొందించాలి అని ఆలోచనలో ఉన్నట్లు , అందుకు సంబంధించి ఒక ఆలోచనను కూడా ఆయన ఖరారు చేసుకున్నట్లు , ప్రస్తుతం దాని పైనే సుకుమార్ పని చేస్తున్నారు.

# ఆ ఇద్దరు హీరోలతో సమంత సినిమాలు



తెలుగు సినీ పరిశ్రమలో అదిరిపోయే రేంజ్ ఈమేజ్ కలిగిన హీరోయిన్లలో సమంత ఒకరు. ఈమె కేవలం తెలుగు సినీ పరిశ్రమలో మాత్రమే కాకుండా ఎన్నో తమిళ సినిమాలలో నటించి కోలీవుడ్ ఇండస్ట్రీ లో కూడా అద్భుతమైన గుర్తింపును సంపాదించుకుంది. స్టార్ హీరోయిన్గా ఎన్నో సంవత్సరాల పాటు కెరియర్ను కొనసాగించి ఇప్పటికి కూడా అద్భుతమైన గుర్తింపును సంపాదించుకున్న సమంత ఈ మధ్య కాలంలో సినిమాల్లో నటించడం పై పెద్దగా ఆసక్తి చూపడం లేదు. తాజాగా ఈ బ్యూటీ నిర్మాణ రంగం లోకి అడుగు పెట్టింది. అందులో భాగంగా తాజాగా శు భం అనే ఒక సినిమాను నిర్మించింది. కానీ ఈ మూవీసమంత కు నిరాశనే మిగిల్చింది. ఇది ఇలా ఉంటే తాజాగా సుమంత ఓ రెండు సినిమాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. అసలు విషయం లోకి వెళితే ... ప్రస్తుతం గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ , బుచ్చిబాబు సనా దర్శకత్వంలో పెద్ది అనే సినిమాలో హీరో గా నటిస్తున్న విషయం మన అందరికీ తెలిసిందే. జాన్వీ కపూర్ ఈ మూవీ లో హీరోయిన్గా నటిస్తోంది. ఈ సినిమాలో సమంత ఓ స్పెషల్ సాంగ్ చేయబోతున్నట్లు , ఇప్పటికే అందుకు సమంత గ్రీన్ సిగ్నల్ కూడా ఇచ్చినట్లు ఓ వార్త వైరల్ అవుతుంది. తమిళ ఇండస్ట్రీ లో అద్భుతమైన క్రేజ్ కలిగిన నటులలో ఒకరు అయినటువంటి కార్తీ గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. ఈయన మరికొంత కాలంలోనే లోకేష్ కనకరాజ్ దర్శకత్వంలో ఖైదీ 2 అనే సినిమా చేయబోతున్న విషయం మనకు తెలిసిందే. ఈ మూవీ పై అత్యంత భారీ స్థాయిలో అంచనాలు ప్రేక్షకుల్లో నిలకొని ఉన్నాయి. ఈ సినిమాలో సమంత ఓ పాత్రలో కనిపించబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇలా సమంత రెండు భారీ క్రేజ్ కలిగిన సినిమాలలో నటించడానికి సమంత గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు ఓ వార్త ప్రస్తుతం తెగ వైరల్ అవుతుంది.

# ఓవల్ వేదికపై జయంతో ముగిసిన
## భారత - ఇంగ్లండ్ టెస్ట్ సిరీస్



భారత జాతీయ క్రికెట్ టీం ఇంగ్లండ్ పర్యటనను ఘన విజయంతో ముగించింది. ఐదు టెస్ట్‌ల సిరీస్‌లో అండర్సన్-సచిన్ ట్రోఫీ 2-2తో సమం అయ్యింది. సిరీస్ చివరి టెస్ట్ మ్యాచ్ ఓవల్ స్టేడియంలో నిర్వహించబడింది, ఇందులో టీమిండియా ఓ చిరస్మరణీయ విజయం సాధించింది. ఈ విజయం ద్వారా భారత క్రికెట్ అభిమానులు గర్వించేందుకు ప్రత్యేక కారణం ఏర్పడింది. ఆఖరి టెస్ట్ మ్యాచ్ చివరి రోజు వరకు ఉత్కంఠతో సాగింది. ఇంగ్లండ్ పట్ల టీమిండియా విజయానికి ప్రధాన కారణంగా హైదరాబాదులోని పేసర్ మహమ్మద్ సిరాజ్ సంచలన ప్రదర్శన నిలిచింది. అతని సార్వత్రిక బౌలింగ్ భయపెట్టే స్థాయిలో ఉండటంతో, ప్రత్యర్థి బ్యాట్స్‌మెన్ తీవ్రంగా ఇబ్బంది పడ్డారు. సిరాజ్ విక్టరీలో కీలక పాత్ర పోషించిన దృఢమైన ప్రతిభా ప్రదర్శనతో టీమిండియా గెలుపు దిశగా అడుగులు వేయగలిగింది. ముఖ్యంగా, ఓవల్ టెస్ట్ విజయంలో ఆధ్యాత్మికత కూడా స్పష్టమైందని జాతీయ చానెల్ ఒక ప్రత్యేక విశ్లేషణలో పేర్కొంది. మ్యాచ్ సమయంలో పాండవులు, ధర్మరాజులు వంటి ఆధ్యాత్మిక పాఠాలు గుర్తు వచ్చిన సందర్భాలు, జట్టు ధైర్యాన్ని పెంచినట్లుగా విశ్లేషించారు. ఈ ఆధ్యాత్మిక ఒత్తిడి మరియు కట్టుబాటు టీమిండియా విజయానికి మౌలిక కారణాలు అని భావించారు. ఇందులో భాగంగా, ఈ సిరీస్ భారత క్రికెట్ చరిత్రలో ఒక ప్రత్యేక ఘట్టంగా నిలిచింది. అత్యుత్తమ ఆటగాళ్ల ప్రతిభ, ఆధ్యాత్మిక దృఢత్వం, నైపుణ్యాల సమన్వయం వల్ల భారత జట్టు మానసికంగా బలపడింది. ఇలాంటి విజయాలు మాత్రమే క్రికెట్ సిరీస్‌ను మరింత రసవత్తరంగా మార్చుతాయని నమ్మకం వ్యక్తమవుతోంది.

# టీ20 జట్టులో నిలిచేదెవరు..!

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) సీజన్ తర్వాత పొట్టి ఫార్మాట్ వెనక్కి వెళ్లగా... భారత జట్టు ఇంగ్లాండ్ పర్యటనలో ఐదు టెస్టులు ఆడేసింది. సుదీర్ఘ సిరీస్ అనంతరం భారత క్రికెటర్లు విలువైన విశ్రాంతి అనంతరం మరో మెగా టోర్నమెంట్‌కు పయనం కానున్నారు. సెప్టెంబర్ 9 నుంచి ఆసియా కప్ ఆరంభం కానుండగా.. భారత జట్టు డిఫెండింగ్ చాంపియన్‌గా బరిలోకి దిగుతోంది. భద్రతా కారణాలతో బంగ్లాదేశ్ పర్యటన వాయిదా పడగా.. ఇప్పుడు భారత క్రికెట్ ఫోకస్ పూర్తిగా ఆసియాకప్‌పైనే నెలకొంది. ప్రతిష్టాత్మక కాంటినెంటల్ టోర్నమెంట్‌లో పొరుగు దేశాలు భారత్, పాకిస్తాన్‌లు ఒకే గ్రూప్‌లో ఉన్నాయి. ఫైనల్స్‌కు ముందే భారత్, పాకిస్తాన్‌లు రెండు సార్లు కచ్చితంగా తలపడే విధంగా టోర్నమెంట్ ఫార్మాట్ ఉంది. సూపర్-4 దశలో దాయాదులు ఉత్తమ ప్రదర్శన చేయగిలిగితే.. ఫైనల్లోనూ ఢకొట్టేందుకు అవకాశాలు మెండుగా ఉన్నాయి. భారత్, పాకిస్తాన్ ముఖాముఖి ఢ ఉండటంతో ఇరు దేశాల క్రికెట్ అభిమానులు ఆసియా కప్ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. భారత క్రికెట్ ఆధునిక దిగ్గజాలు విరాట్ కోహ్లి, రోహిత్ శర్మలు పొట్టి ఫార్మాట్‌కు వీడ్కోలు పలుకటంతో జట్టు కూర్పుపై సర్వత్రా చర్చ నడుస్తోంది. అజిత్ అగార్కర్ సారథ్యంలోని సీనియర్ సెలక్షన్ కమిటీ ఈ వారంలో ముంబయిలోని బీసీసీఐ ప్రధాన కార్యాలయంలో సమావేశం కానుంది. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, చీఫ్ కోచ్ గౌతం గంభీర్‌లు సైతం ఈ సెలక్షన్ కమిటీ సమావేశానికి హాజరు కానున్నట్టు సమాచారం.

# హాకీ దిగ్గజం వేస్ పేస్ కన్నుమూత..



-ఓ యుగం ముగిసిన వేళ...

భారత హాకీ చరిత్రలో మరపురాని ముద్ర వేసిన దిగ్గజ ఆటగాడు, ప్రముఖ టెన్నిస్ స్టార్ లియాండర్ పేస్ తండ్రి వేస్ పేస్ (80) గురువారం ఉదయం కన్నుమూశారు. కోల్‌కతాలోని ఓ ఆసుపత్రిలో ఆగస్టు 12 నుంచి తీవ్ర అనారోగ్యంతో చికిత్స పొందుతున్న ఆయన, చివరకు తుదిశ్వాస విడిచారు. గత కొంతకాలంగా పార్కిన్సన్ వ్యాధితో బాధపడుతున్నట్లు సమాచారం. ఆయన మరణం భారత క్రీడా రంగంలో విషాద ఛాయలు అలుముకుంది. వేస్ పేస్ 1972 మ్యూనిచ్ ఒలింపిక్స్‌లో కాంస్య పతకం సాధించిన భారత హాకీ జట్టులో కీలక సభ్యుడిగా చిరస్థాయిగా నిలిచారు. ఆయన నైపుణ్యం, క్రీడా స్ఫూర్తి ఆ యుగంలో భారత హాకీకి గొప్ప గుర్తింపును తెచ్చాయి. ఒలింపిక్స్‌తో పాటు అనేక అంతర్జాతీయ టోర్నమెంట్‌లలో ఆయన పాల్గొని, దేశానికి కీర్తి తెచ్చారు. హాకీ పట్ల ఆయన చూపిన అంకితభావం యువ క్రీడాకారులకు స్ఫూర్తిదాయకంగా నిలిచింది.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com

## చదువుతోనే సమాజంలో గుర్తింపుమాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్



**కల్వకుర్తి. ఆగస్టు 15 మనవార్త ప్రతినిది.....**

**-చదువులో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినిలకు నగదు ప్రోత్సాహకం.....**

విద్యార్థినిలు చదువులో నిర్దిష్ట లక్ష్యాన్ని ఎంచుకొని అధిరోహించినప్పుడే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని కల్వకుర్తి పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ అన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా శుక్రవారం పట్టణంలోని మైనార్టీ గురుకుల బాలికల జూనియర్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో కల్వకుర్తి పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ వార్షిక ఫలితాలలో ఉత్తీర్ణత సాధించిన బైపిసి టాపర్స్ సమీరా,యాసమీన్, రాణి, భవ్య,ఎంపీసీ టాపర్స్ హరిణి, సమ్రీన్ మాసూమ్, యాసమీన్ బేగం,ద్వితీయ సంవత్సరం బైపిసి టాపర్స్ ముస్కాన్ ఖాతున్,అక్షయ, అయేషా సిద్ధికా,రెహానా బేగం, ఎంపీసీ టాపర్స్ సమ్రీన్, హన్సిక, ముస్కాన్ లకు శాలువాలతో సన్మానించి కాంగ్రెస్ పార్టీ పట్టణ మైనార్టీ నాయకుడు మొహమ్మద్ సోఫి సమకూర్చిన నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. అనంతరం మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు కళాశాల స్థాయి నుంచే నిర్ధిష్ట లక్ష్యాన్ని ఎంచుకోని లక్ష్యాన్ని అధిరోహించిన్నప్పుడే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందిస్తూ, అనుభవజ్ఞులైనఅధ్యాపకులచే గురుకులాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కల్పిస్తున్న మౌలిక వసతులను విద్యార్థినులు సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ చంద్రకళ,అధ్యాపక సిబ్బందితో పాటు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ మసూద్, మాజీ కౌన్సిలర్లు షేక్ ఏజాస్, బాలునాయక్,చిత్తారి శీను, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాండురంగారెడ్డి,పుస్తకాల రాహుల్,సంతుయాదవ్, ఆరిఫ్,జిలాని,పడకంటి వెంకటేష్,దున్న సురేష్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## శివాలయానికి రెండు ఫ్యాన్లు బహుకరణ...



**శంకరపట్నం:ఆగస్టు 15(మనవార్త ప్రతినిధి)** శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలోని పురాతనమైన శివాలయానికి రెండు సీలింగ్ ఫ్యాన్ లను శుక్రవారం లక్ష బిల్వార్చన కార్యక్రమం సందర్భంగా మొలంగూర్ గ్రామానికి చెందిన గట్టు బిక్షపతి ఆలయ అర్చకులు బంగిమఠం శివప్రసాద్ కు శుక్రవారం అందజేశారు. భక్తుల సౌకర్యార్థం ఫ్యాన్లు అందజేసినట్లు బిక్షపతి తెలిపారు.

## 60 లక్షల రూపాయలతో కట్టిన కమ్యూనిటీ హాల్ నిరుపయోగం



**భద్రాద్రి కొత్తగూడెంజిల్లా ఆగస్టు 15 మనవార్త ప్రతినిధి)**

కొత్తగూడెం నియోజకవర్గంలోని భజన మందిర్ వెనకవైపు సుమారు 60 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన కమ్యూనిటీ హాల్ ప్రస్తుతం పూర్తిస్థాయి సౌకర్యాలు లేకపోవడంతో నిరుపయోగంగా ఉంది. ఈ భవనాన్ని పూర్తిచేసి, అధికారికంగా బీసీ సంఘం భవనం పూలే భవనంగా వినియోగంలోకి తేవాలని బహుజన్ సమాజ్ పార్టీ అధ్యక్షులు కురిమెల్ల శంకర్ డిమాండ్ చేశారు. "ప్రజా నిధులతో నిర్మించిన భవనం ఖాళీగా ఉండటం అన్యాయం. తక్షణమే మిగిలిన పనులు పూర్తి చేసి ప్రజలకు ఉపయోగపడేలా చేయాలి" అని బీసీ సంఘం అధ్యక్షులు అంకినీడు ప్రసాద్ మద్దతు తెలిపారు. స్థానిక ప్రజలు కూడా అధికారుల నిర్లక్ష్యాన్ని తప్పుపడుతూ, భవనాన్ని తక్షణమే ఉపయోగంలోకి తీసుకురావాలని కోరుతున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు:కాకిలి సైమన్, శ్రావణ బోయిన నరసయ్య, రుక్మందర్ బండారి, జక్కుల ఫాల్గుణ, చీకటి ప్రసాద్, కొప్పుల రమేష్, మహేష్‌హౌగౌడ్ తదితరులు.

## తొమ్మిది నెలల హత్య కేసును చేదించిన పోలీసులు...



**-ప్రియుడితో కన్న కొడుకును హత్య చేసిన తల్లి...**

**తూప్రాన్ ఆగస్టు 15 (మన వార్తా ప్రతినిధి)** తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని ఆబోతు పల్లి హల్ది వాగులో గత ఏడాది నవంబర్ 28 న హత్యకు గురైన గుర్తుతెలియని యువకుని మృతదేహాన్ని పోలీసులు కనుగొన్నారు. కాగా 9 నెలల తర్వాత పోలీసులు హత్య కేసును చేదించారు. తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం తూప్రాన్ మండలం వెంకటాయపల్లి కి చెందిన మహమ్మద్ రహేన భర్త చనిపోవడంతో మనోహరాబాద్ మండలం ముప్పిరెడ్డిపల్లికి చెందిన కందాల బిక్షపతి తో సహజీవనం చేస్తుందని తెలిపారు. తమ సహజీవనానికి కొడుకు మహమ్మద్ పాషా (25) అడ్డు వస్తున్నాడని ఎలాగైనా అంతమొందించాలనే పక్క ప్రణాళికతో బైక్ పై ఆబోతు పల్లి హల్ది వాగు బ్రిడ్జి వద్దకు చేరుకుని మహమ్మద్ పాషా కు ఫుల్లుగా మద్యం తాగించారని మత్తులోకి జారుకోగానే తాడుతో గొంతు బిగించి హత్య చేసి డెడ్ బాడీని వాగులో పడేసి వెళ్లినట్లు డిఎస్పీ తెలిపారు. కొడుకు హత్యపై తల్లి ఎలాంటి ఫిర్యాదు చేయకపోవడంతో అనుమానం వచ్చిన పోలీసులు రహేనను అదుపులోకి తీసుకొని విచారించగా తామే చంపినట్లు నేరం అంగీకరించిందని డిఎస్పి తెలిపారు. ఈ కేసు చేదనలో చాకచక్యంగా వ్యవహరించిన తూప్రాన్ సిఐ రంగాకృష్ణ, ఎస్సై శివానందం, ఐడి పార్టీ సిబ్బంది గోవర్ధన్, దుర్గేష్, కృష్ణ, వెంకట్, నరేందర్, సురేష్ లను ఈ సందర్భంగా డీఎస్పీ నరేందర్ గౌడ్ అభినందించారు.

## ఆనందరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు గొడుగుల పంపిణీ



**ఇల్లంతకుంట,ఆగస్టు 15 (మన వార్త ప్రతినిధి):** ఇల్లంతకుంట మండలం కందికట్కూరు గ్రామంలోని జడ్పి హెచ్ఎస్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఆనందరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో గొడుగులను పంపిణీ చేశారు. ఫౌండేషన్ చైర్మన్ వెంకట్రావు,ఆయన తల్లి భారతి చేతుల మీదుగా విద్యార్థులకు గొడుగులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాస్,ఉపాధ్యాయులు,విద్యార్థులు,తల్లిదండ్రులు,శ్రీనివాస్,ప్రశాంత్,పరుశ రాం తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉద్యోగ ప్రశంస పత్రం అందుకున్న తహశీల్దార్ శ్రీకాంత్...




**చేగుంట ఆగష్టు 15 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఉద్యోగ ఉత్తమ ఉద్యోగులకు మెదక్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి, మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు, ల చేతుల మీదుగా అందజేశారు, ఉత్తమ ఉద్యోగిగా చేగుంట తహసిల్దార్ శ్రీకాంత్ అవార్డును అందుకున్నారు ఈ సందర్భంగా ఉత్తమ ఉద్యోగి అవార్డు గ్రహీత తహశీల్దార్ శ్రీకాంత్ మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రజలకు సేవలు అందిస్తూ, ప్రభుత్వ సూచనల మేరకు ఉద్యోగ బాధ్యతలు నిర్వహించినందుకు ఉత్తమ ఉద్యోగిగా గుర్తింపునిచ్చి అవార్డు అందజేయడం సంతోషంగా ఉందని ఈ అవార్డుతో బాధ్యతలు మరింత పెరిగాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రతి తండాలో ఐక్యత ఫౌండేషన్ రక్షిత త్రాగునీటి శుద్ధికేంద్రాల ఏర్పాటుకు కృషిసుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



**కల్వకుర్తి ఆగస్టు 15 మనవార్త ప్రతినిధిలి**

కల్వకుర్తి పట్టణంలోని తర్నికల్ తండాలో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో1,50,000మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు. కల్వకుర్తి మండలంతర్నికల్. తండాలోపర్యటించినఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులుటాస్క్. సి.ఓ. ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డితండాలో గత పర్యటనలో ఇచ్చిన హామీ మేరకు. రక్షిత త్రాగునీటికై ఐక్యత ఫౌండేషన్ సహకారంతో1,50,000 ఏర్పాటు చేసిన ఉచిత త్రాగునీటి శుద్ధి కేంద్రాన్ని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి చేతులమీదుగాప్రారంభించడంజరిగింది, ఈసందర్భంగాసుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూప్రజలందరికీ 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలుతెలియజేస్తూ,తర్నికల్ తండాప్రజలకు ఇచ్చిన హామీ మేరకు రక్షిత త్రాగునీటిని అందించడం జరిగిందని,ప్రతి తండాలో కూడా ముఖ్యంగా రక్షిత త్రాగునీటి సమస్య ఉందని,ఫ్లోరైడ్ నీటి వలనదీర్ఘకాలికసమస్యలబారినపడుతున్నారని,నా లక్ష్యం ప్రతి మారుమూల తండాలో ఫ్లోరైడ్. సమస్యనుఅధిగమించేందుకు ఐక్యత ఫౌండేషన్ సహకారంతో ఉచిత రక్షిత త్రాగునీటి వాటర్ ప్లాంట్లనుఏర్పాటుచేస్తున్నామని,మా ఈ ప్రయత్నం ప్రతి తండాను,ప్రతి గ్రామాన్ని పూర్తిగా ఫ్లోరైడ్ రహితంగా మార్చే ప్రయత్నంగా ముందుకు వెళ్తామని తెలియజేస్తూ,అలాగే తండాలో నిర్మాణంలో నూతన దేవాలయాన్ని సందర్శించి అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తెలియజేశారు. స్థానిక నాయకులు,తండా వాసులు మాట్లాడుతూఇచ్చిన హామీ మేరకు మా తండాకు సురక్షితమైన త్రాగునీటిని అందించి,మా తండాను ఆరోగ్యవంతమైన తండగా తీర్చిదిద్దేందుకుతోడ్పాటునుఅందిస్తూ,నిర్మాణంలో ఉన్న దేవాలయానికి సహకారానికి ముందుకొచ్చి అన్ని రకాలుగా తండా అభివృద్ధికి గొప్ప సహకారం అందిస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి ఎల్లపుడు రుణపడి ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలోమాజీఎంపీటీసీ,సీనియర్ నాయకులు పవన కుమార్ రెడ్డి ,మాజీ సర్పంచ్ లు సోమ్లు నాయక్,రాజు నాయక్,దీప్ల నాయక్ లు,యువజన కాంగ్రెస్ నాయకులురాజునాయక్,గోపాల్,చిన్నా,వినోద్,గణేష్,మునియా, తులసి రామ్,ప్రవీణ్,వినోద్,పవన్, ఆనంద్,రవీందర్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మొలంగూర్ శివాలయంలో లక్ష బిల్వార్చన...



**శంకరపట్నం:ఆగస్టు 15(మనవార్త ప్రతినిధి)**

శంకరపట్నం మండలం మొలంగూర్ శివాలయంలో శుక్రవారం లక్ష బిల్వార్చన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అర్చకులు బంగిమఠం శివప్రసాద్ మరియు నాగయ్య,నిరంజన్ స్వామి ల ఆధ్వర్యంలో శివలింగానికి లక్ష బిల్వార్చన కార్యక్రమం నిర్వహించినట్లు ఆలయ పూజారి బంగిమఠం శివప్రసాద్ తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారికి బిల్వాలు సమర్పించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఉత్తమ గ్రామపంచాయతీ సెక్రటరీగా ప్రభాకర్ కు ప్రశంసా పత్రం



**వాజేడు ఆగస్టు 15 మనవార్త**

79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మండలంలోని గ్రామపంచాయతీ సెక్రటరీలలో ఉత్తమ సేవలకు,ప్రతిభ కనబరిచిన గుర్తింపుగా నాగారం పంచాయతీ సెక్రటరీ ప్రభాకర్ ప్రశంసా పత్రం అందుకున్నారు. ములుగు జిల్లాలోని తంగేడు మైదానంలో శుక్రవారం రోజున 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అట్టవాసంగా, పండుగ వాతావరణంలో పంద్రాగస్ట్ కార్యక్రమం జరిగింది. ఆ వేడుకలకు వేడుకలకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా,శిశు, సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనుసూయ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు.

## రంగనాథ ఆలయంలో జయ రామాయణం పుస్తకావిష్కరణ

**మన వార్త శ్రీరంగాపురం ప్రతినిధి ఆగస్టు 15 :** శ్రీరంగాపురం మండల కేంద్రంలోని రంగనాథ ఆలయంలో విశ్రాంత తెలుగు ఉపన్యాసకురాలు పాలమూరు నివాసి అయిన చుక్కాయపల్లి జయ లక్ష్మమ్మ రచించిన జయ రామాయణం పుస్తకావిష్కరణ చేయడం జరిగింది. జయ లక్ష్మమ్మ వారి పూర్వీకులు శ్రీరంగాపురం గ్రామం కావడం,శ్రీరంగాపురం గ్రామంలోని రచయిత్రి జననం,విద్యాభ్యాసం జరిగాయి. రచయిత్రి జయ లక్ష్మమ్మ చిన్నతనం నుంచే రచన పట్ల ఆకర్షితురాలై 73 సంవత్సరాల వయసులో కూడా వివిధ రకాల రచనలు చేయడం జరిగింది. ఆమె రచించిన రామాయణాన్ని 1760 తేటగీతి పద్యాలతో అనువదించి ఎంతో పేరు ప్రఖ్యాతలు పొందారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ డిప్యూటీ కమిషనర్ శ్రీమతి ప్రశాంతి,మరియు ప్రసన్నలక్ష్మి,చుక్కాయిపల్లి శ్రీదేవి,ప్రవీణ్ కుమార్,శ్రీవిద్య,రవి ప్రకాష్,ప్రసన్నలక్ష్మి మరియు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టరేట్ లో జాతీయ పతాకాఆవిష్కరణ



**ములుగు ఆగస్టు 15 మనవార్త**


జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. శుక్రవారం జాతీయ పతాకావిష్కరణ గావించారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఆ సందర్భంగా అధికారులకు, సిబ్బంది, విద్యార్థులకు కలెక్టర్ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ సి హెచ్ మహేందర్ జి, ఆర్డీఓ వెంకటేష్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి షా ఫైజల్ హుస్సేనీ, డి ఎం సివిల్ సప్లయ్ రామ్ పతి, జిల్లా పౌర సంబంధాల అధికారి ఎం.డి. రఫిక్, కలెక్టరేట్ ఏ ఓ. రాజ్ కుమార్, కలెక్టరేట్ విభాగాల పర్యవేక్షకులు, కలెక్టరేట్, కాంప్లెక్స్ పరిధిలోని కార్యాలయాల సిబ్బంది, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**పెబ్బేరు.ఆగస్టు15 (మనవార్తప్రతినిధి)** 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పెబ్బేరు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెబ్బేరు మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు,ప్రభుత్వ కార్యాలయాల్లో 75వ స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. పెబ్బేరు పట్టణ కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ దగ్గర ఎస్ఐ యుగేందర్ రెడ్డి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడిఓ రోజా రెడ్డి,తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మురళీ గౌడ్,ప్రెస్ క్లబ్ కార్యాలయం దగ్గర ప్రెస్ క్లబ్ కార్యదర్శి పరుష రామ్,మార్కెట్ యార్డు కార్యాలయంలో మార్కెట్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి,వ్యవసాయాధికారి కార్యాలయంలో ఏవో షేక్ మున్నా,ఎంఈవో జయరాములు,సింగిల్ విండో కార్యాలయంలో చైర్మన్ కోదండరాంరెడ్డి,మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ త్రివర్ణ పతాకాన్ని అవిష్కరించారు.కార్యక్రమంలో ఆయా పార్టీల ప్రజాప్రతినిధులు,అధికారులు నాయకులు పాల్గొని జాతీయ జెండా ఎగురవేసి వందనం చేశారు.సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలో విద్యార్థులతో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.చిన్నారులు తమ వేషాదరణతో అందరిని ఆకట్టుకున్నారు.పలువురు విద్యార్థులు మహాత్మాగాంధీ, సుభాష్ చంద్రబోస్, జవహర్‌లాల్ నెహ్రూ, మదర్ థెరిసా, భరతమాత, అంబేడ్కర్ వంటి వేషధారణలలో పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ ఊరేగింపును ప్రజలు ఆసక్తిగా తిలకించారు. ప్రజలు, విద్యార్థుల్లో స్వాతంత్ర్య దినోత్సవం స్ఫూర్తిని నింపాలనే ఆలోచనతోనే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయా ఉపాధ్యాయులుహొతెలిపారు.

# చీరల అలంకరణతో దర్శనమిచ్చిన వాసవి మాత



**పెబ్బేరు.ఆగస్టు15 (మన వార్త ప్రతినిధి)** శ్రావణమాసం నాలుగవ శుక్రవారం సందర్భంగా పెబ్బేరు పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు పసుపు రంగ చీరల అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయాన్నే అమ్మవారికి పంచామృతాభిషేకాలు,మహా మంగళహారతి నీరాజన కార్యక్రమాలను ఆలయ అర్చకులు కిట్టు స్వామి నిర్వహించారు.అనంతరం 180 పసుపు రంగు చీరలతో విశేషంగా అలంకరించారు.స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాను సైతం అమ్మవారికి అలంకరించారు.సాయంత్రం మహిళలు అమ్మవారి వద్ద లలితా సహస్ర పారాయణం, కుంకుమార్చన,పల్లకీసేవ, తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు.వచ్చిన భక్తులకు ఆలయ అర్చకులు తీర్థ, ప్రసాదాలను అందజేశారు.

# ఐకెపి మండల సమైక్యలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**వాజేడు 15 ఆగస్టు మనవార్త** మండల కేంద్రంలో వాజేడు మండల సమైక్య కార్యాలయంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఐకెపి కార్యాలయంలో వాజేడు మండల సమైక్య అధ్యక్షురాలు నాగమణి జాతీయ జెండాను ఎగరవేసి దేశ భక్తిని చాటుకున్నారు.జెండా ఆవిష్కరణ అనంతరం ఐకెపి ఏపిఎం సతీష్ స్వతంత్ర భారతికి జై స్వతంత్ర భారతికి జై అంటూ నినాదాలు చేశారు.పరస్పర మిఠాయిలు పంచుకొని శుభాకాంక్షలు తెలియజేశారు.ఏ.పీ.ఎం. సతీష్ ఆధ్వర్యంలోఉత్తమ వివోఏ లకు శాలువతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల సమైక్య కార్యదర్శి ఏ ఉత్తరమా,సీసీలు కె.శంకరమ్మ, మల్లాచారి,సత్యనారాయణ, అకౌంటెంట్, భవాని,వివో ఏలు పాల్గొనడం జరిగింది.

# మంత్రి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్



**తూప్రాన్ ఆగస్టు 15 (మన వార్తా ప్రతినిధి)** విధి నిర్వహణలో అత్యంత ప్రతిభ కనబరిచిన తూప్రాన్ డిఎస్పి జె. నరేందర్ గౌడ్ మెదక్ పెరేడ్ గ్రౌండ్ లో కార్మిక, ఉపాధి శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. అలాగే తూప్రాన్ ఎస్ఐ శివానందం, కానిస్టేబుల్ లు దుర్గేష్, రాజులు మంత్రి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందుకున్నారు. స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా తూప్రాన్ పోలీస్ సబ్ డివిజన్ లో మంత్రి చేతుల మీదుగా తనతోపాటు ఎస్ఐలు, కానిస్టేబుల్ లు ప్రశంసా పత్రాలు అందుకోవడం సంతోషంగా ఉందని డి.ఎస్.పి నరేందర్‌హొగౌడ్ తెలిపారు.

# వృద్ధాశ్రమంలో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు




**ఆగన్ట 15 మనవార్త ప్రతినిధి** వృద్ధాశ్రమంలో వృద్ధులకు వనులు వంపిణీ చేసిన నిర్వాహకులు పి వెంకటయ్య కల్వకుర్తి పట్టణంలో ప్రజల భాగస్వామ్య సంస్థ మరియు డి డబ్ల్యూఓ కో మేనేజ్మెంట్ వృద్ధాశ్రమంలో శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జాతిపిత మాత్మ గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి ,జాతీయ పతాకాన్ని వృద్ధాశ్రమ నిర్వాహకులు పెరుమాళ్ళ వెంకటయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వృద్ధులకు పండ్లను, దుస్తులను ఆయన పంపిణీ చేశారు. మహనీయుల త్యాగ ఫలితంగానే స్వాతంత్ర్యం సిద్ధించి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని పీ.వెంకటయ్య పేర్కొన్నారు. కార్యక్రమంలో వృద్ధాశ్రమ కో-ఆర్డినేటర్ బీ. పద్మ, అసిస్టెంట్ కో-ఆర్డినేటర్ పరమేష్, యోగ టీచర్ సునంద, వృద్ధులు, సిబ్బంది తదితరు పాల్గొన్నారు.

# నాచారం దేవస్థానం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ



**గజ్వేల్ ఆగస్టు 15 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం ప్రముఖ పుణ్యక్షేత్రం నాచారం దేవస్థానం ఆలయ కమిటీ అధ్యక్షుడు రవీందర్ గుప్త ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ జెండా ఆవిష్కరించారు, అనంతరం దేవాదాయ ధర్మాదాయ శాఖ హైదరాబాద్ వారి ఆదేశానుసారం దేవాలయంలో ఉచిత ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యుల చేతుల మీదుగా ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో ఆలయ కమిషనర్, ఆలయ కమిటీ డైరెక్టర్లు కొత్తపల్లి శ్రీనివాస్, ఉషశ్రీ, కూచవరం సంతోష్ పంతులు, నాయకం శ్రీనివాస్, సిబ్బంది సుధాకర్ నరేందర్ పాండు, భక్తులు తదితరులుహొపాల్గొన్నారు

# ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు....



**-జెండాను ఆవిష్కరించిన అధ్యక్షుడు మహమ్మద్ రఫీక్...**

**వేములవాడ,ఆగస్టు15 ( మన వార్త ప్రతినిధి)** వేములవాడ పట్టణంలోని టీయూడబ్ల్యూజే హెచ్ 143 ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మహమ్మద్ రఫీక్ జర్నలిస్టుల సమక్షంలో జెండా ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు.దేశ భక్తితో జై జవాన్..జై కిసాన్..వందేమాతరం అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు లాయక్ పాషా, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రఫీ లు మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల ఫలితమే నేటి స్వతంత్ర దినోత్సవమని కొనియాడారు.దేశం కోసం పోరాడిన మహనీయులను త్యాగాలను గుర్తు చేస్తూ మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, భగత్ సింగ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.మహనీయులు ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆకాంక్షించారు. దేశం కోసం పోరాడి అమరులైన లక్షలాదిమంది భారత అమరవీరులను స్మరించుకోవడం భారత దేశ పౌరునిగా మన అందరి బాధ్యతని పేర్కొన్నారు. మాతృభూమి స్వతంత్రం కోసం పోరాడిన మహనీయులు చిరస్మరణీయులని వారి అమరత్వాన్ని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కొలిపాక నర్సయ్య, జిల్లా ఉపాద్యాక్షులు రాంప్రసాద్,టెంజు ప్రధాన కార్యదర్శి అజీమ్,జితేందర్ రావు, సీనియర్ పాత్రికేయులు రసూల్, ఉపాధ్యక్షులు సయ్యద్ అలి, కొత్వాల్ శ్రీనివాస్,నేరెళ్ల కమలాకర్, చింతల తాడెం దేవరాజు,దబ్బేటి ప్రవీణ్, షేక్ రియాజ్,విష్ణు,సాయి,శ్రీకాంత్ జింక శ్రీధర్, కొడెం గంగాధర్,జబ్బార్, పంపరి నాగరాజు,బండి హరీష్, అజార్,ప్రసాద్,నయిమొద్దీన్, సంతోష్,ఇమ్రాన్,శ్రీధర్ తదితరులుహొపాల్గొన్నారు.

# వేములవాడ ప్రెస్ క్లబ్ నుండి ప్రసాద్ కుటుంబానికి ఆర్థిక సహాయం



**వేములవాడ, ఆగస్టు 15 ( మన వార్త ప్రతినిధి )** వేములవాడ పట్టణానికి చెందిన, సిరిసిల్లలో టీవీ9 రిపోర్టర్‌గా విధులు నిర్వహించిన గర్దాస్ ప్రసాద్ గుండెపోటుతో ఇటీవల అకాల మరణం చెందారు. ఈ నేపథ్యంలో, శుక్రవారం వేములవాడ ప్రెస్ క్లబ్ సభ్యులు ప్రసాద్ కుటుంబానికి రూ.44 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సహాయాన్ని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మొహమ్మద్ రఫీ, జిల్లా అధ్యక్షుడు సయ్యద్ లాయక్ పాషా చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా రఫీ మాట్లాడుతూ, ఆపద సమయంలో తోటి జర్నలిస్టు కుటుంబానికి అండగా నిలబడటం ప్రతి జర్నలిస్టు బాధ్యత అని పేర్కొన్నారు. ఎవరైనా కష్టాల్లో ఉన్నప్పుడు జర్నలిస్టులందరూ సమైక్యంగా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు భాస్కర్ రెడ్డి పాశం, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు సయ్యద్ అలీ, ప్రధాన కార్యదర్శి జితేందర్, విష్ణు, రియాజ్‌తో పాటు పలు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ఆప్యాయతగా ఆత్మీయ సమ్మేళనం




**గంభీరావుపేట. ఆగస్టు 15 మనవార్త ప్రతినిధి..** 79 వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శుక్రవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీ టు పీజీ కళాశాలలో ఆత్మీయంగా జరిగింది. పదవ తరగతి 1982, బ్యాచ్,ఇంటర్ 1983-84 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు 43 ఏళ్ల అనంతరం ఒకచోట కలిసి వారి గత స్మృతులను గుర్తు చేసుకున్నారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని పాఠశాల ప్రాంగణమంతా తిరిగి చదువు నేర్పిన గురువులను గుర్తు చేసుకున్నారు. ఇంటర్ వరకు ఇక్కడ చదివి ఉన్నత స్థానంలో ఉన్న ఐపీఎస్ అధికారి భుక్య రామ్ రెడ్డి ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొనగా వారి దంపతులను ఘనంగా సన్మానించారు. తన తోటి చదువుకున్న ముఖ్య రాంరెడ్డి ఉన్నత స్థాయికి చేరుకోవడం హర్షణీయమని తోటి సహచరులు కొనియాడారు. పూర్వ విద్యార్థులంతా ఒకే చోట కలుసుకొని ఆప్యాయతలను పంచుకున్నారు.

# డెన్మార్క్ దేశంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు...




**వేములవాడ ఆగస్టు 15 ( మన వార్త ప్రతినిధి)** తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ డెన్మార్క్ ఆధ్వర్యంలో ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు.. సంబరాలు...ఆకట్టుకున్న చిన్నారుల నృత్యాలు... పోరుగు దేశంలో రెపరెపలాడిన మువ్వెనల జెండా.. దేశభక్తి చాటుకున్న ప్రవాస భారతీయులువేడుకల్లో పాల్గొన్న వేములవాడ కు చెందిన ప్రవాస భారతీయులుతెలంగాణ అసోసియేషన్ ఆఫ్ డెన్మార్క్ ప్రెసిడెంట్ ఉపేందర్ , టెక్నికల్ మేనేజర్ పవన్ కుమార్ పబ్బ, అడ్వైజర్ బోర్డ్ మెంబర్ విశాలాపూర్ణిమ పబ్బ తో పలువురు ప్రవాస భారతీయులు పాల్గొన్నారు..

# ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థికి నగదు ప్రోత్సాహం



**-మొయినాబాద్ మండలంలోనే అత్యధిక మార్కులు సాధించిన గౌతమికి పురస్కారం....**

**మొయినాబాద్ ఆగష్టు 15:- మన వార్త ప్రతినిధి** మొయినాబాద్ మండల పరిధిలోని కనకమామిడి గ్రామంలో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పదవ తరగతి లో ఉత్తమ ప్రతిభ కనబరిచి మొయినాబాద్ మండలంలోనే అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినికి మరియు 2వ ర్యాంక్ సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహాన్ని అందించిన సర్దార్ నగర్ మార్కెట్ కమీటీ డైరెక్టర్ బొక్క బాల కృష్ణరెడ్డి మొదటి ర్యాంక్ కు 10,000 రూపాయలు, 2వ ర్యాంక్ కు 5,000 రూపాయలు మరియు బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు మహేష్ కురుమ 5,000 రూపాయలు అందించారు. 10వ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించి ఇక ముందు కూడా ఉన్నత విద్యలో ప్రతిభ కనబరచాలని వారు ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, గ్రామ యువకులు, నాయకులు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తూప్రాన్ గీతా స్కూల్ లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**తూప్రాన్ ఆగస్టు 15 (మన వార్తా ప్రతినిధి)** విద్యార్థుల కోలా హలం మధ్య, ఆనందోత్సాహాలతో తూప్రాన్ గీతా స్కూల్ లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. పాఠశాల చైర్ పర్సన్ పి. ఉష త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. కరస్పాండెంట్ రామాంజనేయులు మాట్లాడుతూ విద్యార్థులు అంకిత భావాన్ని, కఠిన శ్రమను అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు రాఘవేందర్ గౌడ్,నారాయణ గుప్త, భరత్,డాక్టర్ మౌనిక, ప్రిన్సిపాల్ ప్రేమ్ రాజ్, ఇంచార్జి ప్రిన్సిపాల్ రాజేశ్వర్, మరియు ఉపాధ్యాయులు ,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బాలాజీ న్యూరో హాస్పిటల్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**గజ్వేల్ ఆగస్ట్ 15, మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ బాలాజీ న్యూరో హాస్పిటల్ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు మహాత్ముల చిత్రపటాలకు నివాళులు అర్పించి జెండా ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ అందరికీ 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు అని ప్రతి ఒక్కరు దేశభక్తి కలిగి ఉండాలని అన్నారు. ఎంతోమంది మహాత్ముల త్యాగాలతో భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించిందని, వారు చూపిన బాటలో నడుస్తూ దేశ అభివృద్ధికి పాటుపడాలని సూచించారు ఈ కార్యక్రమంలో హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఉత్తమ ఉద్యోగిగా ప్రశంసలు అందుకున్న శానిటరీ ఇన్స్పెక్టర్ సదానందం



**జమ్మికుంట, ఆగస్టు 15( మన వార్త ప్రతినిధి ):** ఉద్యోగి తన వృత్తిని నిష్పక్షపాతంగా నిబద్ధతతో నిర్వర్తిస్తుంటారు. చాలా తక్కువ మంది వృత్తిని ఇష్టంగా కష్టించి పని చేస్తుంటారు. అందులో ఒకరు జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో శానిటరీ ఇన్స్పెక్టర్ బోల్ల సదానందం. మున్సిపాలిటీ పరిధిలో చెత్తను చెత్తగా కాకుండా, కార్మికులతో కలిసి మున్సిపాలిటీని ముందు వరుసలో ఉంచుతూ, క్లీన్ అండ్ గ్రీన్ ఉంచడంలో ఇష్టంగా కష్టించి పని చేస్తున్న సదానందకు ఆగస్టు 15, 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగిగా ప్రశంస పత్రాన్ని శుక్రవారం అందుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ ఉద్యోగులు ఎల్లప్పుడూ వృత్తిని కన్న తల్లిలా భావించి నిర్వర్తిస్తారని, అందులో ఒకరికి ఉత్తమ ఉద్యోగిగా ప్రశంసలు అందుకోవడం గర్వకారణం అన్నారు. సదానందం పారిశుద్యమే కాకుండా ఇంటి పన్ను వసూళ్లలో మొదటి వరుసలో నిలవడానికి కృషి చేసినట్లు ఆయన తెలిపారు. సదానందం ఉత్తమ ఉద్యోగిగా ప్రశంస అందుకోవడం పట్ల మున్సిపల్ అధికారులు, ఉద్యోగులు, పరిశుద్య కార్మికులు పలువురు ప్రశంసలు తెలిపారు.

## జమ్మికుంట లో రెపరెపలాడిన త్రివర్ణ పతాకం..



**జమ్మికుంట, ఆగస్టు 15( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట పట్టణంలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేశారు. పోలీసు స్టేషన్ లో సీఐ రామకృష్ణ ,మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ మహమ్మద్ అయాజ్,తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ వెంకట్ రెడ్డి,మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ,సహకార సంఘం కార్యాలయంలో చైర్మన్ పొనగంటి సంపత్, వ్యవసాయ కార్యాయలం లో సెక్రెటరీ మల్లేశం,ఆయా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో ప్రిన్సిపాల్ లు,ప్రధానోపాధ్యాయులు, కుల సంఘాలు, ఆటో యూనియన్, మహిళా సంఘాలు, యువజన సంఘాలు,యూనియన్ల,ఆధ్వర్యంలో వాడవాడలా జెండాలను ఎగురవేసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## మోచి సంక్షేమ సంఘ భవనంలో వైభవంగా జెండా పండుగ



**వేములవాడ ఆగస్టు 15 (మన వార్త ప్రతినిధి)** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ స్థానిక గాంధీ నగర్ లోని మోచివాడ లో మోచిసంక్షేమ సంఘం భవనంలో రాష్ట్ర అధ్యక్షులు కొండెపు ముత్యం జాతీయ జెండాను ఆవిష్కరించారు అనంతరం వారు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల త్యాగం ఫలితంగా నేడు స్వతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర,పట్టాన అధ్యక్షులు కొండ్లెపు ముత్యం,రాష్ట్రఉపాధ్యక్షులు కావళ్ల బిక్షపతి ,పట్టాన ఉపాధ్యక్షులు ఓటారికారి బాలయ్య, ప్రధాన కార్యదర్శి ఓటారికారి లక్ష్మీరాజ్యం, కోశాధికారి కావల్ల మహేష్ మరియు రైటర్ కావల్ల శ్రీనివాస్, సభ్యులు గోపి, చిన్న బాలయ్య, చిన్నగంగారం, ముఖేష్, సత్తయ్య, రాజేశం, జలంధర్, చిన్న సాయిలు, ప్రసాద్ మరియు విద్యార్థినీ విద్యార్థులు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా రథోత్సవం..



**జమ్మికుంట, ఆగస్టు 15( మన వార్త ప్రతినిధి ):** కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా పట్టణంలోని గీతమందిర్ నుండి శ్రీ రుక్మిణి, సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి రథోత్సవం పురవిధుల గుండ కోలాటాలు, నృత్యాలతో ఊరేగింపు కన్నుల పండుగగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ కృష్ణాష్టమి సందర్బంగా ఉదయం నుండి ఆలయంలో ప్రత్యేక పూజలు పురోహితుల ఆధ్వర్యంలో నిర్వహించామని తెలిపారు. ముఖ్యంగా మహిళా భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామి వారి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారని అన్నారు. అనంతరం అన్న ప్రసాద వితరణ నిర్వహించడం జరిగిందని తెలిపారు. శనివారం రోజున సైతం ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని, సాయంత్రం ఉట్టి కొట్టుట కార్యక్రమం ఉందని తెలిపారు. పట్టణంలో నిర్వహించిన రథోత్సవ కార్యక్రమం సందర్బంగా భక్తులు ,ప్రజలు శ్రీ కృష్ణ భగవానుని దర్శించుకుని తరించారు.

## వరుస సెలవుల నేపథ్యంలో గర్భగుడి దర్శనాలు బంద్ – మంగళవారం నుండి యధావిధిగా గర్భగుడి దర్శనాలు



**వేములవాడ ఆగస్టు 15 (మన వార్త ప్రతినిధి )** వరుస సెలవుల నేపథ్యంలో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో భక్తులచే నిర్వహించే గర్భగుడి దర్శనాలను శని, ఆది సోమవారాలు రద్దు చేసినట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. వరుసగా నేటితో మూడు రోజులు సెలవులు రావడం, సోమవారం కూడా భక్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నందున దర్శనాలు రద్దు చేస్తున్నట్లు తెలిపారు. కావున భక్తులు గమనించి ఆలయ అధికారులకు సహకరించాలని ఆమె కోరారు..

## ఫ్లెక్సీ నీ తొలగించారని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు..



**జమ్మికుంట, ఆగస్టు 15( మన వార్త ప్రతినిధి):** కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ బాబు జన్మదిన సందర్భంగా జమ్మికుంట లో ఏర్పాటుచేసిన ఫ్లెక్సీ నీ తొలగించారని జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న , పాలకవర్గంతో కలిసి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కులవివక్షత తో కొందరు వ్యక్తులు చిన్నచూపు చూస్తూ మా పాలకమండలి ఫ్లెక్షిని తొలగించారని, సీసీ పుటేజి ల ద్వారా తొలగించిన వారిని గుర్తించి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలనిహాకోరారు

## నిజంగానే టీ తాగితే తలనొప్పి తగ్గుతుందా

టీ అంటే ఇష్టపడని వారు ఉండరు. ప్రతి ఒక్కరూ ఎంతో ఇష్టంగా టీ తాగుతుంటారు. కొందరు రోజుకు ఒకసారి తాగి మరికొందరు రోజుకు రెండు లేదా మూడు సార్లు తాగుతుంటారు. అయితే చాలా మంది టీ తాగడం వలన తలనొప్పి తగ్గుతుంది అని చెబుతుంటారు. అంతే కాకుండా ఆఫీసుల్లో కూడా వర్క్ చేసేటప్పుడు మైండ్ ఫ్రెష్‌గా ఉండాలని, తలనొస్తుందని టీ తాగడానికి ఎక్కువ ఇంట్రెస్ట్ చూపిస్తుంటారు. మరి నిజంగానే టీ తాగితే తలనొప్పి తగ్గుతుందా? అసలు వాస్తవం ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. టీ తాగడం వలన తక్షణ శక్తి లభించి, ఎనర్జిటిక్‌గా ఉంటారు. అయితే తలనొప్పి తగ్గుతుందా అంటే టీ అనేది తలనొప్పి పెరిగేలా చేస్తుంది అంటున్నారు కరెంట్ ఓపీనియన్ ఇన్ న్యూరాలజీ వారు. వారు ఓ సమీక్షలో ప్రచురించగా టీలో ఉండే కెఫిన్ తలనొప్పి పెరిగేలా చేస్తుందని తెలిపారు. అలాగే టీ బదులు హెర్బల్ టీ తలనొప్పి తగ్గేలా చేస్తుందంట. అంతే కాకుండా అల్లం టీ తాగడం



వలన త్వరగా తలనొప్పి తగ్గుతుందంట. కానీ టీ తగడం వలన తలనొప్పి పెరిగే ఛాన్స్ ఉందని, అలాగే అతిగా టీ తాగడం వలన చాలా సమస్యలు వస్తాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. అంతే కాకుండా కొంత మంది టీకి ఎక్కువగా అలవాటు పడటం వలన వారు టీ తాగకపోతే తలనొప్పి లాంటి సమస్యలు ఎదుర్కొనే అవకాశం ఉందని వారు చెబుతున్నారు.